



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక — ప్రశ్నించడం మన హక్కు






సంపుటి : 1 సంచిక : 247 పేజీలు : 8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : తాడేపల్లిగూడెం బుధవారం 15 జూలై 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE : 247 PAGES : 8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : THADEPALLI GUDEM WED 15 JULY 2026 PRICE : 1/- RS

Simultaneously Published form : Thadepalligudem, Dr. B.R. Ambedkar Konasema Dist, Narasarao Peta,Bapatla,Visakhapatnam,Kakinada,Ongole, Kadapa,,SPSR Nellore, Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur, Tirupati,Chittor,Kurnool,Anantapur




సబ్ రిజిస్టర్

# ఆ సబ్ రిజిస్ట్రార్ రూటే సెపరేటు..?

## ప్రభుత్వ కార్యాలయమా.. ప్రైవేట్ ఆఫీసా..?




ప్రత్యేక కథనం – ఎపిసోడ్ -1

తన ప్రైవేట్ సిబ్బందికి ఏసీ రూముల్లో చైర్

కింది స్థాయి ప్రభుత్వ ఉద్యోగులు మీట పై కూర్చోవాల్సిందే

ప్రభుత్వ ఉద్యోగులను పక్కనబెట్టి ప్రైవేట్ సిబ్బందితో పనులు

వినియోగదారులకు రిజిస్ట్రార్ కోసం తప్పని తిప్పలు




‘ఏసీఆర్ రిజిస్ట్రేషన్’ దరఖాస్తులపై కారణం లేని తిరస్కరణల ఆరోపణలు

అదనపు వసూళ్ల ఆరోపణలు..
ప్రతి డాక్యుమెంట్‌పై 1 నుంచి 2 శాతం డిమాండ్ చేస్తున్నారని విమర్శలు

ప్రభుత్వ కార్యాలయంలో ప్రైవేట్ వ్యక్తుల పెత్తనం

సబ్ రిజిస్ట్రార్ వ్యవహారశైలిపై విచారణకు ప్రజల డిమాండ్

## ప్రజాధనం – ప్రైవేట్ పెత్తనం? ఇలాగేనా ప్రభుత్వ సేవ ?

- మిగతా 2లో

# అసలు సమస్యే రాకుండా చూసేవాడు అద్భుతమైన అధికారి

- మంత్రులు, కార్యదర్శులతో సీఎం చంద్రబాబు సమావేశం
- సమస్య రాకముందే పసిగట్టాలి.. అదే సమర్థత అన్న చంద్రబాబు
- అధికారులు ఫీల్డ్‌లోకి వెళ్లాలి.. నాలుగు గోడలకే పరిమితం కావొద్దని సూచన
- ఇకపై నెలవారీ ఆర్థిక నివేదికల (వీజు=) ఆధారంగా సమీక్ష ఉంటుందని స్పష్టీకరణ

- మిగతా 2లో



# ప్రభుత్వ నిర్లక్ష్యమే మత్స్యకారుల ప్రాణాలు బలిగొంది



మత్స్యకార మృతుల కుటుంబాలను పరామర్శించిన జగన్

- మత్స్యకారులను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని జగన్ విమర్శ
- ఆ రోజు రాత్రి 10.30 గంటలకు బాధితులు కలెక్టర్, మెరైన్ సీఐకి మెసేజ్ పెట్టినా స్పందించలేదని ఆగ్రహం
- తీరానికి 10 మైళ్ల దూరంలోనే ప్రమాదం జరిగినా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని ఆరోపణ
- ఇప్పటికైనా బాధితులకు రూ. కోటి చొప్పున ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్

- మిగతా 2లో




“ ప్రభుత్వానికి మానవత్వం లేదు. ఉంటే రూ.10 లక్షలు ఇచ్చి, చేతులు దులుపుకునేవారు కాదు. మత్స్యకార బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి. వైసీపీ మళ్లీ అధికారంలోకి వచ్చిన నెలలోపే బాధిత కుటుంబాలను ఆదుకుంటాం.

– వైఎస్ జగన్
వైసీపీ అధినేత

కాపు ఉద్యమ సారధి ఇకలేరు

వయస్సు 73 సంవత్సరాలు



# సీనియర్ నేత ముద్రగడ పద్మనాభం కన్నుమూత

- కాపు ఉద్యమ నేత ముద్రగడ ఇకలేరు
- కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లో చికిత్స
- ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం తుదిశ్వాస విడిచిన నేత
- కాపు ఉద్యమ నేతగా రాష్ట్ర రాజకీయాల్లో బలమైన ముద్ర

- మిగతా 2లో

# జగన్ హయాంలో 275 మంది మత్స్యకారులు మృతి చెందారు

- వైసీపీ పాలనలో మృతి చెందిన మత్స్యకారుల కుటుంబాలను జగన్ ఎందుకు పరామర్శించలేదన్న అచ్చెన్నాయుడు
- గొడ్డలి పార్టీ అబద్ధాల పునాదులపై పుట్టిందని ఎద్దేవా
- మత్స్యకారులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని వ్యాఖ్య

- మిగతా 2లో



## ఎడిటర్ వ్యూ

# రష్యాకు చెక్

రష్యా నుంచి పెరుగుతున్న బాలిస్టిక్ క్షిపణుల ముప్పును ఎదుర్కొనేందుకు ఉక్రెయిన్‌తో పాటు మరో తొమ్మిది యూరప్ దేశాలు కొత్త కూటమిని ఏర్పాటు చేస్తున్నట్లు సోమవారం ప్రకటించాయి. గత నాలుగేళ్లకు పైగా రష్యా పూర్తి స్థాయి దాడిని తట్టుకుని పోరాడిన ఉక్రెయిన్ అనుభవాన్ని వినియోగించుకుని యూరప్‌కు ఉమ్మడి బాలిస్టిక్ క్షిపణి రక్షణ వ్యవస్థను అభివృద్ధి చేయాలని నిర్ణయించాయి.పారిస్‌లో ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలోదిమిర్ జెలెన్‌స్కీతో జరిగిన సమావేశంలో డెన్మార్క్, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, నెదర్లాండ్స్, నార్వే, స్పెయిన్, స్వీడన్, బ్రిటన్ నాయకులు ఈ ప్రకటన చేశారు."యూరప్‌కు ఉమ్మడి బాలిస్టిక్ క్షిపణి రక్షణ సామర్థ్యాన్ని నిర్మించడమే మా లక్ష్యం" అని సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. భవిష్యత్తులో ఎదురయ్యే క్షిపణి ముప్పును అడ్డుకోవాలంటే సమగ్ర, సమన్వయంతో కూడిన క్షిపణి రక్షణ వ్యవస్థ అవసరమని వారు అభిప్రాయపడ్డారు. రష్యా దాడులను ఎదుర్కొంటూ ఉక్రెయిన్ సంపాదించిన అనుభవం ఈ ప్రణాళికకు ఉపయోగపడుతుందని తెలిపారు.ఈ రక్షణ వ్యవస్థ ఎప్పటిలోగా సిద్ధమవుతుందన్న దానిపై గడువు ప్రకటించలేదు. ఇతర దేశాలు కూడా ఈ కూటమిలో చేరే అవకాశం ఉందని వెల్లడించారు.

**ఏడాదిలో కొత్త వ్యవస్థ లక్ష్యం...**

తమ భాగస్వామ్య దేశాలతో కలిసి వచ్చే 12 నెలల్లో తక్కువ ఖర్చుతో భారీ స్థాయిలో తయారు చేయగల క్షిపణి వ్యవస్థను అభివృద్ధి చేసే అవకాశం ఉందని జెలెన్‌స్కీ చెప్పారు. దీని వల్ల యూరప్ తన అవసరాలకు తానే క్షిపణి నిరోధక వ్యవస్థలను తయారు చేసుకోవడంతో పాటు అవసరమైన ఇతర దేశాలకు కూడా అందించగలదని వివరించారు.శీతాకాలం ప్రారంభమయ్యేలోపు వైమానిక రక్షణను మరింత బలోపేతం చేయాలని ఉక్రెయిన్ ప్రయత్నిస్తోంది. ప్రతి శీతాకాలంలో రష్యా విద్యుత్, తాగునీరు, తాపన వ్యవస్థలను లక్ష్యంగా చేసుకుని దాడులు పెంచుతుందని జెలెన్‌స్కీ చెప్పారు.పారిస్ సమావేశంలో ఉక్రెయిన్ ప్రతినిధులు ప్రతిపాదిత యాంటీ-బాలిస్టిక్ కార్యక్రమాన్ని ప్రభుత్వాధినేతలు, జాతీయ భద్రత సలహాదారులు, రక్షణ సంస్థల ప్రతినిధులకు వివరించారు.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గతవారం ఉక్రెయిన్‌కు పేట్రియాట్ వైమానిక రక్షణ వ్యవస్థలను దేశంలోనే తయారు చేసుకునే లైసెన్స్ ఇస్తామని ప్రకటించారు. ఇది ఉక్రెయిన్‌కు కీలక ముందడుగుగా భావిస్తున్నప్పటికీ, ఆ ప్రణాళిక అమల్లోకి రావడానికి ఇంకా ఏళ్ల సమయం పట్టొచ్చని నిపుణులు చెబుతున్నారు. యూరప్ ప్రతిపాదిస్తున్న కొత్త వ్యవస్థ ఎంత త్వరగా సిద్ధమవుతుందో ఇంకా స్పష్టత లేదు.

**వెనక్కి తగ్గే ప్రసక్తే లేదన్న పుతిన్...**

ఇటీవల ఉక్రెయిన్ రష్యాలోని చమురు శుద్ధి కేంద్రాలు, ట్యాంకర్లు, ఇంధన టెర్మినళ్లపై దీర్ఘశ్రేణి దాడులు చేసింది. వీటి వల్ల పలు ప్రాంతాల్లో ఇంధన కొరత ఏర్పడింది. దీనిపై స్పందించిన రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ గట్టి ప్రతీకారం తప్పదని హెచ్చరించారు."రష్యా భూభాగాన్ని ఎక్కడ లక్ష్యంగా చేసుకున్నా అదే స్థాయిలో ప్రతిస్పందిస్తాం. అయితే మా దాడులు మరింత శక్తివంతంగా ఉంటాయి" అని క్రెమ్లిన్ అనుకూల కార్యకర్తల సమావేశంలో చెప్పారు.ఇదే సమయంలో బ్రస్సెల్స్‌లో సమావేశమైన యూరప్ విదేశాంగ మంత్రులు ఉక్రెయిన్ అవసరాలు, యూరప్‌కు రష్యా నుంచి ఎదురవుతున్న ముప్పుపై చర్చించారు.

**చర్చలకు రష్యాను ఒప్పించాలని ...**

ఉక్రెయిన్ తాజా విజయాలను ఆసరాగా తీసుకుని యుద్ధానికి ముగింపు పలికే చర్చల బల్లపై పుతిన్‌ను తీసుకురావాలని ఉక్రెయిన్, దాని యూరప్ భాగస్వాములు భావిస్తున్నారు. అయితే అమెరికా మధ్యవర్తిత్వ ప్రయత్నాలు కొనసాగుతున్నా రాజీకి సిద్ధమన్న సంకేతాలు మాస్కో నుంచి కనిపించడం లేదు.పారిస్ సమావేశాన్ని క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ తక్కువ చేసి మాట్లాడారు."ఇది యుద్ధాన్ని ప్రోత్సహించే దేశాల కూటమి. రష్యాకు వ్యూహాత్మక పరాజయం కలిగించవచ్చన్న భ్రమలో ఉన్నవారి సమూహం" అని వ్యాఖ్యానించారు.

**డ్రోన్ దాడులతో రష్యాపై ఒత్తిడి...**

డ్రోన్ సాంకేతికతలో సాధించిన పురోగతితో ఉక్రెయిన్ ఇటీవల పైచేయి సాధించిందని పశ్చిమ దేశాల అధికారులు, విశ్లేషకులు చెబుతున్నారు. ముందుబాటుకు వెనుకనున్న సరఫరా మార్గాలపై దాడులు చేయడంతో రష్యా సైన్యానికి ఇబ్బందులు పెరిగి, ముందుకు సాగడం నెమ్మదించిందని వారు విశ్లేషిస్తున్నారు.జూలై 6 నుంచి 13 మధ్య అజోవ్ సముద్రంలో క్రిమియా సమీపంలో రష్యాకు చెందిన 105 నౌకలను లక్ష్యంగా చేసుకుని దాడులు చేశామని ఉక్రెయిన్ మానవరహిత వ్యవస్థల దళాల కమాండర్ రాబర్ట్ బ్రోవ్డీ తెలిపారు. వీటిలో ట్యాంకర్లు, సరకు నౌకలు, ఫెర్రీ, టగ్‌బోట్లు ఉన్నాయని చెప్పారు. ఈ వివరాలను స్వతంత్రంగా నిర్ధారించడం సాధ్యం కాలేదు. రష్యా కూడా వెంటనే స్పందించలేదు.

**మోల్డోవాలో పడిన డ్రోన్...**

ఒడెసా ప్రాంతంపై రష్యా రాత్రిపూట జరిపిన దాడుల సమయంలో ప్రయోగించిన ఒక డ్రోన్ మోల్డోవా భూభాగంలో కూలి పేలిందని ఆ దేశ విదేశాంగ శాఖ తెలిపింది. దీనిని తీవ్రంగా ఖండించింది.మరోవైపు రష్యా వైపు దూసుకొచ్చిన 350 ఉక్రెయిన్ డ్రోన్లను కూల్చివేసినట్లు మాస్కో మేయర్ సెర్గీ సోబ్యానిన్ తెలిపారు. వాటిలో 50 డ్రోన్లు రాజధాని సమీపంలోనే కూల్చివేశామని చెప్పారు.మాస్కో ప్రాంత గవర్నర్ ఆంద్రే వోరోబ్యోవ్ ప్రకారం, రాత్రి జరిగిన దాడిలో 81 డ్రోన్లను అడ్డుకున్నారు. పియోనెర్స్కీ ప్రాంతంలో ముగ్గురు మరణించగా, మరో ముగ్గురు గాయపడ్డారు.అదే సమయంలో రష్యా ఉక్రెయిన్‌పై 134 దీర్ఘశ్రేణి డ్రోన్లు, మూడు మార్గనిర్దేశిత క్షిపణులు ప్రయోగించినట్లు ఉక్రెయిన్ వైమానిక దళం తెలిపింది.ఒడెసా పోర్టు మౌలిక సదుపాయాలపై జరిగిన దాడిలో టోగో జెండాతో ఎరువులు తీసుకెళ్తున్న ఓ వాణిజ్య నౌకకు మంటలు అంటుకున్నాయి. ఈ ఘటనలో ఐదుగురు సిబ్బంది మరణించగా, మరో పది మంది గాయపడ్డారని ప్రాంతీయ సైనిక పరిపాలన అధికారి ఒలెహ్ కిపర్ వెల్లడించారు.

## పీఓకేలో పాక్ దళాల కాల్పులు.. ఆరుగురు పౌరులు మృతి

- మొదటి పేజీ తరువాయి

తెగబడ్డాయి. నిరసనకారులను చెదరగొట్టే నెపంతో పాక్ సైనిక, పారామిలిటరీ దళాలు జరిపిన విచక్షణారహిత కాల్పుల్లో ఆరుగురు పౌరులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనలో పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. పాక్ ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిరసనగా స్థానికుల్లో దశాబ్దాలుగా పేరుకుపోయిన అసంతృప్తి ఈ తాజా రక్తపాతంతో మరింత తీవ్రరూపం దాల్చింది.

**వైట్ హౌస్ చేరిన పీఓకే నిరసన గళం:**

తాజాగా జరిగిన ఈ దారుణానికి సరిగ్గా ఒక రోజు ముందే అమెరికాలోని వాషింగ్టన్‌లో నివసిస్తున్న పీఓకే కమ్యూనిటీ ప్రతినిధులు వైట్ హౌస్ వెలుపల భారీ ప్రదర్శన చేపట్టారు. మహిళలు, పిల్లలతో సహా సుమారు 100 మందికి పైగా ఈ నిరసనలో పాల్గొని తీవ్ర మానవీయ సంక్షోభాన్ని అంతర్జాతీయ సమాజం దృష్టికి తీసుకెళ్లారు. పీఓకే పౌర నివాస ప్రాంతాల నుండి పాక్ సైన్యాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. దాదాపు 40 లక్షల మంది ప్రజలను బాహ్య ప్రపంచానికి దూరం చేస్తూ పాక్ ప్రభుత్వం విధించిన ఇంటర్నెట్ బంధనాన్ని (బ్లాకౌట్) ఎండగట్టారు. తమ ప్రాణాలను కాపాడటానికి, మానవీయ సహాయం అందించడానికి భారత్ తక్షణమే జోక్యం చేసుకోవాలని నిరసనకారులు అసాధారణ విజ్ఞప్తి చేశారు. మానవతా దృక్పథంతో పూంచ్, దోడా సెక్టార్ల ద్వారా నియంత్రణ రేఖ (రాశీజ) ను తెరవాలని కూడా కోరారు.

**ఇది వ్యవస్థీకృత దోపిడే.. పాకిస్తాన్‌పై భారత్ ఆగ్రహం:**

పాకిస్తాన్ అక్రమంగా, బలవంతంగా ఆక్రమించుకున్న ప్రాంతాల్లో దశాబ్దాలుగా సాగిస్తున్న వ్యవస్థీకృత దోపిడీ, ప్రాథమిక హక్కుల నిరాకరణ, పరిపాలనాపరమైన అణచివేతకు పీఓకే లో జరుగుతున్న నిరసనలే ప్రత్యక్ష నిదర్శనం అని భారత విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నిత్యావసర వస్తువుల సరఫరాను నిలిపివేయడం, పోలీసుల క్రూరత్వం, ఇంటర్నెట్ బ్లాక్‌అవుట్‌లను అమలు చేయడం వంటి చర్యలపై విదేశాంగ మంత్రిత్వ శాఖ పాకిస్థాన్‌ను భారత్ తీవ్రంగా విమర్శించింది. నిరాయుధ పౌరులపై ప్రాణాంతక బలప్రయోగం చేసిన ఫలితంగా విషాదకరమైన ప్రాణనష్టం జరిగిందని ఆయన అన్నారు. పౌరులపై సాగిస్తున్న అణచివేతకు అంతర్జాతీయ సమాజం పాక్?ను జవాబుదారీగా చేయాలని భారత్ పేర్కొంది.

## ఫిఫా వరల్డ్ కప్ నాకౌట్ మ్యాచ్ లు.. కర్ణాటక ప్రభుత్వ కీలక నిర్ణయం

ఫిఫా ప్రపంచకప్ 2026 పోటీల నేపథ్యంలో ఫుట్‌బాల్ అభిమానులకు కర్ణాటక ప్రభుత్వం తీపి కబురు అందించింది. సెమీఫైనల్, ఫైనల్ మ్యాచ్‌లను పురస్కరించుకుని బెంగళూరు నగరంలోని హోటళ్లు, రెస్టారెంట్లను తెల్లవారుజామున 3:30 గంటల వరకు తెరిచి ఉంచేందుకు ప్రభుత్వం అనుమతించింది. ఈ వెసులుబాటుతో అర్ధరాత్రి దాటిన తర్వాత జరిగే మ్యాచ్‌లను క్రీడాభిమానులు ప్రత్యేక స్క్రీనింగ్‌ల ద్వారా వీక్షించే అవకాశం లభించింది.నేషనల్ రెస్టారెంట్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా చేసిన విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు ముఖ్యమంత్రి డీకే శివకుమార్ మంగళవారం వెల్లడించారు. జులై 14, 15, 19 తేదీల్లో ఈ ప్రత్యేక మినహాయింపు అమలులో ఉంటుందని ఆయన పేర్కొన్నారు. వివిధ దేశాల మధ్య ఉన్న సమయ వ్యత్యాసం కారణంగా, ఈ మ్యాచ్‌లు భారత కాలమానం ప్రకారం అర్ధరాత్రి దాటిన తర్వాతే ప్రసారం కానున్నాయి.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి డీకే శివకుమార్ 'ఎక్స్' వేదికగా స్పందిస్తూ, "ఫుట్‌బాల్ క్రీడ ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మందికి స్ఫూర్తినిస్తుంది. అభిమానుల అభ్యర్థన మేరకు బెంగళూరులో ఆహార సేవల సమయాన్ని అర్ధరాత్రి 1 గంట నుంచి 3:30 గంటల వరకు పొడిగిస్తున్నాం. ప్రజా భద్రత, శాంతిభద్రతలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూనే ఈ నిర్ణయం తీసుకున్నాం" అని తెలిపారు.

# సీనియర్ నేత ముద్రగడ పద్మనాభం కన్నుమూత

ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో సీనియర్ నేత, కాపు ఉద్యమ సారథి ముద్రగడ పద్మనాభం (73) మంగళవారం కన్నుమూశారు. గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన, హైదరాబాద్‌లోని సింధు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. శ్వాసకోశ సంబంధిత సమస్యలతో ఆయన కొంతకాలంగా ఇబ్బంది పడుతున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయన మరణవార్తతో ఏపీ రాజకీయ వర్గాల్లో, ఆయన అనుచరుల్లో తీవ్ర విషాదం నెలకొంది. తూర్పుగోదావరి జిల్లా కిర్లంపూడిలో 1953, జనవరి 22న జన్మించిన ముద్రగడ పద్మనాభం, కాపు సామాజిక వర్గ రిజర్వేషన్ల కోసం సాగించిన ఉద్యమాలతో రాష్ట్రవ్యాప్తంగా బలమైన నేతగా గుర్తింపు పొందారు. తన రాజకీయ జీవితంలో అనేక పార్టీలలో పనిచేసిన ఆయన, ఇటీవలి కాలంలో వైసీపీలో చేరి, ఆ పార్టీలోనే కొనసాగారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాకు చెందిన ముద్రగడ, 1977లో ప్రత్యక్ష రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. 1978లో జనతా పార్టీ తరఫున తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఆ సమయంలో ప్రత్తిపాడు నుంచి గెలిచారు. అనంతరం 1982లో తెలుగుదేశం పార్టీలో చేరి 1983, 1985, 1989 ఎన్నికల్లో వరుసగా గెలుపొందారు. ఎన్టీఆర్ మంత్రివర్గంలో మంత్రిగా కీలక బాధ్యతలు నిర్వర్తించారు. ఆ తర్వాత టీడీపీతో విభేదించి ప్రజా రక్షణ సమితి, తెలుగునాడు పేర్లతో సొంత పార్టీలు స్థాపించారు. 1999లో కాకినాడ నుంచి ఎంపీగా కూడా విజయం సాధించారు.

రాజకీయ నాయకుడిగా కంటే కాపు ఉద్యమ నేతగా ముద్రగడ పద్మనాభం రాష్ట్రవ్యాప్తంగా సుపరిచితులు. కాపులకు రిజర్వేషన్లు కల్పించాలనే డిమాండ్‌తో ఆయన అనేక పోరాటాలు, దీక్షలు చేపట్టారు. ముఖ్యంగా, 2016లో తునిలో ఆయన ఆధ్వర్యంలో జరిగిన 'కాపు ఐక్య గర్జన' సభ, తదనంతర పరిణామాలు అప్పట్లో రాష్ట్ర రాజకీయాల్లో పెను ప్రకంపనలు సృష్టించాయి.

2024 సార్వత్రిక ఎన్నికల సమయంలో ఆయన రాజకీయ వైఖరి రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశమైంది. పిఠాపురం నియోజకవర్గంలో జనసేన అధినేత పవన్ కల్యాణ్ ను ఓడిస్తానని సవాల్ విసిరారు. ఆ ఎన్నికల్లో పవన్ కల్యాణ్ ఘన విజయం సాధించడంతో, తాను ఇచ్చిన మాటకు కట్టుబడి ముద్రగడ తన పేరును 'ముద్రగడ పద్మనాభరెడ్డి'గా గెజిట్ నోటిఫికేషన్ ద్వారా అధికారికంగా మార్చుకున్నారు.

గత ఏడాది కాలంగా వయసు రీత్యా పలు ఆరోగ్య సమస్యలతో ఆయన తరచూ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు సమాచారం. ముద్రగడకు ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. ఆయన మృతిపట్ల పలువురు రాజకీయ ప్రముఖులు సంతాపం తెలియజేస్తున్నారు.

# ఆ సబ్ రిజిస్ట్రార్ రూటే సెపరేటు..?

- భీమడోలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ప్రైవేట్ పెత్తనం..?
- ప్రజలకు తప్పని ఇబ్బందులు, లంచాల ఆరోపణలు
- ప్రభుత్వ కార్యాలయాన్ని ప్రైవేట్ కార్యాలయంగా మార్చారా..?
- భీమడోలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంపై తీవ్ర ఆరోపణలు
- ప్రభుత్వ కార్యాలయంలో ప్రైవేట్ వ్యక్తుల పెత్తనం
- ప్రభుత్వ ఉద్యోగులను పక్కనబెట్టి ప్రైవేట్ సిబ్బందితో పనులు
- వినియోగదారులకు రిజిస్ట్రేషన్ కోసం తప్పని తిప్పలు
- 'ఎనీవేర్ రిజిస్ట్రేషన్' దరఖాస్తులపై కారణం లేని తిరస్కరణల ఆరోపణలు
- అదనపు వసూళ్ల ఆరోపణలు.. ప్రతి డాక్యుమెంట్‌పై శాతం డిమాండ్ చేశారనే విమర్శలు
- సబ్ రిజిస్ట్రార్ వ్యవహారశైలిపై విచారణకు ప్రజల డిమాండ్

**భీమడోలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ప్రభుత్వ వ్యవస్థకు బదులుగా ప్రైవేట్ వ్యక్తుల పెత్తనం నడుస్తోందన్న ఆరోపణలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ప్రభుత్వ ఉద్యోగులను పక్కనబెట్టి ప్రైవేట్ వ్యక్తులతో ప్రభుత్వ పనులు చేయించడం, రిజిస్ట్రేషన్ సేవల కోసం వచ్చిన ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం, అదనపు డబ్బులు డిమాండ్ చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అంతేకాక, 'ఎనీవేర్ రిజిస్ట్రేషన్' దరఖాస్తులను సరైన కారణం లేకుండానే తిరస్కరిస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ వ్యవహారాలపై సంబంధిత ఉన్నతాధికారులు తక్షణమే విచారణ చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.**

ఎడిటర్ పెన్ పవర్ ఏలూరు, జూలై 14:

పశ్చిమ గోదావరి జిల్లా భీమడోలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంపై తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ కార్యాలయంలో ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నప్పటికీ, కీలక పనులను ప్రైవేట్ వ్యక్తులతో నిర్వహిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కార్యాలయంలో ప్రభుత్వ ఉద్యోగులు సాధారణ వాతావరణంలో పనిచేస్తుండగా, ప్రైవేట్ వ్యక్తులు ప్రత్యేక గదుల్లో కూర్చొని ప్రభుత్వానికి సంబంధించిన ఫైళ్లు, రిజిస్ట్రేషన్ ప్రక్రియలను నిర్వహిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి.

రిజిస్ట్రేషన్ కోసం కార్యాలయానికి వచ్చే ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు బాధితులు చెబుతున్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'ఎనీవేర్ రిజిస్ట్రేషన్' విధానంలో కూడా సరైన కారణం లేకుండానే దరఖాస్తులను తిరస్కరిస్తున్నారని ఆరోపిస్తున్నారు. దీంతో ప్రజలు అనవసరంగా పలుమార్లు కార్యాలయం చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మరోవైపు, ప్రతి రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్‌పై అదనంగా శాతం చొప్పున డబ్బులు చెల్లించాలని ఒత్తిడి తెస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. ఈ ఆరోపణలు నిజమైతే అది ప్రభుత్వ సేవల పారదర్శకతపై తీవ్ర ప్రభావం చూపే అంశమని ప్రజలు పేర్కొంటున్నారు.

కార్యాలయంలో ప్రభుత్వ ఉద్యోగులను పక్కనబెట్టి ప్రైవేట్ వ్యక్తులతో ప్రభుత్వ పనులు చేయించడం చట్టబద్ధమేనా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ప్రభుత్వ కార్యాలయంలో ప్రైవేట్ వ్యక్తుల పాత్రపై స్పష్టమైన వివరణ ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు. అలాగే, ప్రశ్నించిన వారిపై అనుచితంగా స్పందిస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. ప్రభుత్వ అధికారి ప్రజల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ఈ మొత్తం వ్యవహారంపై స్టాంపులు రిజిస్ట్రేషన్ల శాఖ ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్ తక్షణ విచారణ చేపట్టి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఆరోపణల్లో నిజానిజాలను నిర్ధారించి, తప్పు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## ప్రభుత్వ నిర్లక్ష్యమే మత్స్యకారుల ప్రాణాలు బలిగొంది

మత్స్యకారులను కూటమి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని వైసీపీ అధినేత జగన్ విమర్శించారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే ఈ నెల 4న జరిగిన పడవ ప్రమాదంలో ఆరుగురు మత్స్యకారులు ప్రాణాలు కోల్పోయారని ఆరోపించారు. విశాఖపట్నం సమీపంలోని జబ్బర్ తోటలో బాధిత మత్స్యకార కుటుంబాలను, ప్రమాదం నుంచి బయటపడిన చిన్నాను జగన్ పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ప్రమాదం జరిగిన వెంటనే ప్రభుత్వం ఎందుకు స్పందించలేదని నిలదీశారు. తీరానికి 10 మైళ్ల దూరంలోనే ఘటన జరిగినా, ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ఆరుగురు మత్స్యకారులు జలసమాధి అయ్యారని దుయ్యబట్టారు. ఆ రోజు రాత్రి 10.30 గంటలకు బాధితులు కలెక్టర్, మెరైన్ సీఐకి మెసేజ్ పెట్టినా స్పందించలేదన్నారు. 5వ తేదీన చైనా బోటు సిబ్బంది చిన్నాను కాపాడటంతో అతను బ్రతికి బయటపడ్డాడని తెలిపారు. ప్రభుత్వం

తప్పు చేసింది కాబట్టే త్రీమెన్ కమిటీ వేశారని, ఆ నివేదిక కూడా తప్పులతడకగా ఉందన్నారు. ప్రభుత్వానికి మానవత్వం లేదని, ఉంటే రూ.10 లక్షలు ఇచ్చి చేతులు దులుపుకునేవారు కాదన్నారు. ఇప్పటికైనా బాధితులకు రూ.కోటి చొప్పున ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, మత్స్యకార బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. వైసీపీ మళ్లీ అధికారంలోకి వచ్చిన నెలలోపే బాధిత కుటుంబాలను ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

## జగన్ హయాంలో 275 మంది మత్స్యకారులు మృతి చెందారు

మత్స్యకారులను పట్టించుకోవడం లేదని వైసీపీ అధినేత జగన్ చేసిన విమర్శలపై మంత్రి అచ్చెన్నాయుడు మండిపడ్డారు. మత్స్యకారుల గురించి మాట్లాడే నైతిక హక్కు జగన్‌కు లేదని అన్నారు. వైసీపీ పాలనలో ప్రకృతి వైపరీత్యాల వల్ల 275 మంది మృతి చెందారని తెలిపారు. అయితే, వారిని జగనే చంపేశారని అవివేకంగా తాము మాట్లాడబోమన్నారు. నాడు మృతి చెందిన 275 మంది కుటుంబాలను జగన్ ఎందుకు పరామర్శించలేదని ప్రశ్నించారు.గొడ్డలి పార్టీ అబద్ధాల పునాదులపై పుట్టిందని అచ్చెన్నాయుడు ఎద్దేవా చేశారు. సీదిరి అప్పలరాజు కుమారుడు ఓ వ్యక్తిని తన వాహనంతో ఢీకొట్టి చంపినా వైద్యం చేయించకపోవడం దారుణమని విమర్శించారు. కూటమి ప్రభుత్వం మత్స్యకారులకు అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ప్రమాదం జరిగిన వెంటనే ప్రభుత్వం స్పందించి చర్యలు తీసుకుందని, ట్రాన్స్‌పాండర్లు ఏర్పాటు చేసి మత్స్యకారుల భద్రతకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. జగన్ చేసే చౌకబారు వ్యాఖ్యలను ప్రజలు నమ్మరని అన్నారు.

# అసలు సమస్యే రాకుండా చూసేవాడు అద్భుతమైన అధికారి

"సమస్య వచ్చిన తర్వాత పరిష్కరించేవాడు మంచి అధికారి అయితే, అసలు సమస్యే తలెత్తకుండా ముందుచూపుతో పనిచేసేవాడు అద్భుతమైన అధికారి. ఆ కోణంలో అధికారులు పనిచేయాలి" అని ముఖ్యమంత్రి చంద్రబాబు ఉన్నతాధికారులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. క్షేత్రస్థాయి వాస్తవాలు తెలియాలంటే అధికారులు నాలుగు గోడలు దాటి ప్రజల్లోకి వెళ్లాల్సిందేనని, వినూత్న ఆలోచనలతోనే సుపరిపాలనను క్షేత్రస్థాయికి తీసుకువెళ్లగలమని హితవు పలికారు. మంగళవారం సచివాలయంలో మంత్రులు, ప్రభుత్వ కార్యదర్శులు, విభాగాధిపతులతో నిర్వహించిన ఉన్నతస్థాయి సమావేశంలో సీఎం మాట్లాడారు.

**డేటా ఆధారిత పాలన.. నెలవారీ నివేదికలతో సమీక్ష**

డేటా డ్రివెన్ గవర్నెన్సుతో రియల్ టైమ్ ఫలితాలు సాధించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని చంద్రబాబు స్పష్టం చేశారు. దీనికోసం దేశంలోనే మొదటిసారిగా నెలవారీ ఆర్థిక నివేదికల (మంత్లీ ఎకనామిక్ రిపోర్ట్స్ - వీజు=) ద్వారా రాష్ట్ర ప్రగతిని సమీక్షించుకునే విధానానికి శ్రీకారం చుడుతున్నామని ప్రకటించారు. "ఇకపై ప్రతీ నెలా ఆర్థిక నివేదికలు విడుదల చేస్తాం. వాటి ఆధారంగా ప్రభుత్వ శాఖల పనితీరు, రెవెన్యూ రాబడులు, అధికారుల నైపుణ్యాలను అంచనా వేసుకుని ముందుకు వెళ్తాం. ప్రతీ నెలా కార్యదర్శులు, హెచ్‌వోడీలతో సమావేశమై పురోగతిని సమీక్షించుకుందాం," అని తెలిపారు.

గత ఐదేళ్ల (2019-24) పాలనలో రాష్ట్రంలోని అన్ని వ్యవస్థలు చిన్నాభిన్నమయ్యాయని, విధ్వంసం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. "గత రెండేళ్లుగా సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన కోసం సమిష్టిగా పనిచేసి, క్షేత్రస్థాయిలో కొంతవరకు మార్పు తేగలిగాం. గత పాలనలో పారిశ్రామికవేత్తలకు ఏపీపై నమ్మకం పోయింది. మేం వచ్చాక పరిస్థితి మార్చి, దేశంలోనే అత్యధిక పెట్టుబడులు ఆకర్షించాం. ఏపీ ఇప్పుడు పెట్టుబడులకు అత్యుత్తమ గమ్యస్థానం" అని అన్నారు. వికసిత్ భారత్ లక్ష్యాలకు అనుగుణంగా 'స్వర్ణాంధ్ర-2047' విజన్‌ను రూపొందించామని, తలసరి ఆదాయం, జీఎస్డీపీ వృద్ధి లక్ష్యాలను నిర్దేశించుకున్నామని వివరించారు.

**అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి**

ప్రజల నుంచి వచ్చే అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. గత ప్రభుత్వ హయాంలో కొన్ని శాఖల పనితీరు సరిగా లేకపోవడంతో, ముఖ్యంగా రెవెన్యూ శాఖలో భూ వివాదాలపై ఫిర్యాదులు వెల్లువెత్తాయని పేర్కొన్నారు. పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ సిస్టమ్ (గ్రా+=ా)లో 'జీరో పెండెన్సీ' లక్ష్యంగా పెట్టుకోవాలని అన్ని శాఖలకు సూచించారు. శెట్టిపల్లి, వట్టిచెరుకూరు వంటి ప్రాంతాల్లో భూ సమస్యలను పరిష్కరించామని, రీసర్వే ద్వారా ప్రతి నెలా 9వ తేదీన రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేస్తున్నామని గుర్తుచేశారు.

**ప్రాజెక్టులు, అభివృద్ధి పనులపై స్పష్టత**

రాష్ట్రంలోని జలవనరుల ప్రాజెక్టులపై ప్రభుత్వం ప్రాధాన్యతా క్రమంలో దృష్టి సారించిందని సీఎం తెలిపారు. 2027 మార్చి నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని పునరుద్ఘాటించారు. ఆగస్టు 14న పోలవరం ఎడమ కాలువ ద్వారా అనకాపల్లికి గోదావరి జలాలను విడుదల చేస్తామని, సెప్టెంబరు 1న వెలిగొండ ప్రాజెక్టు మొదటి దశను ప్రారంభిస్తామని ప్రకటించారు. రాష్ట్రంలోని 36 ప్రాజెక్టులను ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేస్తామన్నారు. ఎల్‌నినో ప్రభావంపై రైతులకు, ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్, డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా, ఆయా శాఖల కార్యదర్శులు, హెచ్‌వోడీలు పాల్గొన్నారు.

## పనికిరాని నిబంధనలు రద్దు చేయండి! ఆర్టీజీఎస్ సమీక్షలో చంద్రబాబు దిశానిర్దేశం

ప్రభుత్వ పాలనలో వేగం పెంచేందుకు, అభివృద్ధి పనుల్లో జాప్యాన్ని నివారించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఫైళ్ల క్లియరెన్స్ పేరుతో అభివృద్ధి ఆలస్యం కాకూడదని స్పష్టం చేసిన ఆయన, అవసరం లేని, పాతబడిపోయిన 'బిజినెస్ రూల్స్'ను సంస్కరించాలని అధికారులను ఆదేశించారు. ఇందుకోసం తక్షణమే ఒక కమిటీని ఏర్పాటు చేసి, నిబంధనలను సరళతరం చేయాలని నిర్దేశించారు. మంగళవారం సచివాలయంలోని రియల్ టైమ్ గవర్నెన్సు (ఆర్టీజీఎస్) కేంద్రంలో వివిధ ప్రభుత్వ శాఖల పనితీరుపై ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. ప్రోయాక్టివ్ గవర్నెన్స్ అందించడంపై అధికార యంత్రాంగం దృష్టి సారించాలన్నారు. ఉన్నతాధికారులు సరైన నాయకత్వంతో పనిచేస్తేనే ప్రభుత్వ ఫలాలు చిట్టచివరి వ్యక్తి వరకు చేరతాయని స్పష్టం చేశారు. టెక్నాలజీని అనుసంధానం చేస్తూ పాలనలో పారదర్శకత తీసుకురావాలని సూచించారు. 2017తో పోలిస్తే రాష్ట్ర స్థూల ఉత్పత్తి (+ూణూ) 20 శాతం వృద్ధి సాధించిందని, ఈ అవకాశాలను అందిపుచ్చుకునేలా నిబంధనల్లో వెసులుబాటు కల్పించాలన్నారు.

**దేవాలయాలను గ్రోత్ సెంటర్లుగా మార్చాలి**

దేవాదాయ శాఖపై సమీక్షలో భాగంగా రాష్ట్రంలోని 21 ప్రముఖ దేవాలయాలను గ్రోత్ సెంటర్లుగా తీర్చిదిద్దాలని సీఎం సూచించారు. ఈ ఆలయాల పరిసరాల్లో ఆర్థిక, పర్యాటక కార్యకలాపాలు పెరిగేలా ప్రణాళికలు రూపొందించాలన్నారు. ప్రసాదాల నాణ్యతతో పాటు ఆధ్యాత్మిక వాతావరణాన్ని మెరుగుపరచాలని ఆదేశించారు. దఅదేవిధంగా, ఆర్టీసీ బస్సులు సరైన సమయానికి నడిచేలా చూడాలని, బస్టాండ్లలో ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని చెప్పారు. అగ్నిమాపక శాఖ సేవల ప్రమాణాలను పెంచాలని, రాష్ట్రంలో యూరియా కొరత రాకుండా రైతులకు భరోసా ఇవ్వాలని వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు.

**ఫిర్యాదుల పరిష్కారానికి క్రౌడ్ సోర్సింగ్**

ప్రభుత్వానికి వచ్చే అన్ని ఫిర్యాదుల స్వీకరణకు 'క్రౌడ్ సోర్సింగ్' విధానాన్ని అమలు చేయాలని సీఎం స్పష్టం చేశారు. ప్రతి అర్జీని మానవీయ కోణంలో పరిశీలించి, వేగంగా పరిష్కరించాలన్నారు. గత ప్రభుత్వ హయాంలో రాజకీయ కక్షతో కొందరి భూములను 22ఏ జాబితాలో చేర్చారని, ఇలాంటి వివాదాలను పరిష్కరించడం ద్వారా ఎన్నో అవకాశాలను సృష్టించవచ్చని తెలిపారు.

పెన్ పవర్
పోలవరం - ఏలూరు
తూర్పుగోదావరి - పశ్చిమ గోదావరి

# సీడ్ బాల్స్,వెదజల్లే,కార్యక్రమం విజయవంతం




**వి.ఆర్.పురం పెన్.పవర్.జూలై.14**
రాష్ట్ర,ఉపముఖ్యమంత్రి,అటవీ,పర్యావరణశాఖ మంత్రి,కొణిదెల పవన్ కల్యాణ్,రాష్ట్రంలోప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన"సీడ్ బాల్స్,కార్యక్రమంలో భాగంగా మంగళ వారం చింతూరు అటవీ డివిజన్,పరిధిలోని వి.ఆర్. పురంరేంజ్, బూరుగువాడ సెక్షన్,బూరుగువాడ బీట్లోడ్రోన్,ద్వారా సీడ్,బాల్స్, వెదజల్లే,కార్యక్ర మాన్ని,విజయవంతంగా నిర్వహించడం జరిగింది. సీడ్,బాల్స్,కార్యక్ర మంలోడి.రవీంద్రనాథ్,రెడ్డి,ఐ.పి. ఎస్,డివిజినల్ అటవీ శాఖాధికారి,చింతూరు కె.రాఘ వరావు,ఎస్.ఎఫ్.ఎస్.సబ్-డివిజినల్ అటవీ శాఖాధికారి కూనవరంఎస్.రామకృష్ణ, అటవీ క్షేత్రాధికారి,పాల్గొని,డ్రోన్ ద్వారా సీడ్ బాల్స్,వెదజ ల్లే కార్యక్రమాన్ని,అటవీ శాఖ ఆధ్వర్యంలో ఆధునిక డ్రోన్ సాంకేతికతను,వినియోగించి చేరుకోలేని కొండ,ప్రాంతాల్లో సీడ్ బాల్స్,ను వెదజల్లడం ద్వారా సహజవృక్ష సంపదను పెంపొందించడం,పచ్చ దనాన్ని,విస్తరించడం మరియు జీవవైవిధ్యాన్ని పరి రక్షించడం,ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యమని అధికారులు,వివరించారు.ఈ సందర్భంగా సంబంధిత, అధికారులు మాట్లాడుతూ,వర్షాకాలాన్ని సద్వినియోగం చేసుకొని,స్థానిక పరిస్థితులకు అనుకూల మైన వివిధ రకాలవిత్తనాలతో,తయారు చేసిన సీడ్,బాల్స్,ను విస్తృత స్థాయిలో వెదజల్లడం ద్వారా భవి ష్యత్తులో అటవీ విస్తీర్ణం,పెరిగి పర్యావరణ పరిరక్షణకు దోహదపడు తుందని,పేర్కొన్నారు.బూరుగువాడ బీట్లో 18,000 సీడ్,బాల్స్,మరియు దారపల్లి బీట్లో 18,000 సీడ్ బాల్స్, మొత్తం36,000 సీడ్ బాల్స్ డ్రోన్ ద్వారా వెద జల్లడం, చేయడం జరిగిందని,ఒక ప్రకటనలోతెలిపారు. ఈకార్యక్రమంలో వి.ఆర్.పురం రేంజ్, కు సంబంధించిన, ఎమ్.శ్రీనివాసరెడ్డి,డిప్యూటీ రేంజ్ ఆఫీసర్,జీడిగుప్ప సెక్షన్,మరియు,ఎమ్.రాధ,ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్,బూరు గువాడ సెక్షన్,ఆర్.హరీష్,ఫారెస్ట్,బీట్ ఆఫీసర్,బూరుగు వాడ బీట్,పి.భాస్కర్,ఫారెస్ట్ బీట్ ఆఫీసర్,దారపల్లి బీట్ మరియు బేస్ క్యాంప్ హెల్పర్లు,తదితరులు పాల్గొన్నారు.

# సర్ గడువు పొడిగింపును సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి




**రాజమహేంద్రవరం, పెన్ పవర్, జూలై 14:**జిల్లాలో ప్రత్యేక విస్తృత సవరణ సంబంధించి భారత ఎన్నికల సంఘం సవరించినజూలై 24 వరకు కాలపరిమితి ని పెంచుతూ షెడ్యూల్‌ను విడుదల చేసిందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మంగళ వారం తెలిపారు. బీఎల్‌వోలు ఇంటింటి సందర్శన కార్యక్రమాన్ని జూలై 24, 2026 వరకు పొడిగించినట్లు పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ, పునఃఅమరికను జూలై 24 నాటికి పూర్తి చేయాలని, ముసాయిదా ఓటరు జాబితాను జూలై 31న ప్రచురిస్తామని తెలిపారు.
జూలై 31 నుంచి ఆగస్టు 30 వరకు క్లెయిమ్‌లు, అభ్యంతరాలు స్వీకరించబడతాయని, వాటి పరిష్కారం సెప్టెంబర్ 28 నాటికి పూర్తి చేసి, అక్టోబర్ 3, 2026న తుది ఓటరు జాబితాను ప్రచురించ నున్నట్లు కీర్తి చేకూరి తెలిపారు. ఎన్నికల సంఘం కల్పించిన అదనపు గడువును అధికారులు, బీఎల్‌వోలు సమర్థ వంతంగా వినియోగించు కుని తూర్పు గోదావరి జిల్లాలో ఎటువంటి తప్పిదాలు లేని, పారదర్శకమైన, ఖచ్చితమైన ఓటరు జాబితా రూపొందిం చేందుకు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. సవరించిన షెడ్యూల్‌పై విస్తృత ప్రచారం నిర్వహించాలని, రాజకీయ పార్టీలకు కూడా లిఖితపూర్వకంగా సమాచారం అందించాలని ఆదేశించినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రత్యేక విస్తృత సవరణ కార్యక్రమంలో జిల్లా పురోగతి సంతృప్తికరంగా ఉందని కలెక్టర్ పేర్కొన్నారు జిల్లాలోని 18,46,723 మంది ఓటర్లకు సంబంధించిన ఎన్యూమరేషన్ ఫారాలు 100 శాతం పంపిణీ పూర్తికాగా, 16,74,681 ఎన్యూమరేషన్ ఫారాలు డిజిటైజ్ చేయడం ద్వారా 90.68 శాతం, ఇప్పటికే ఉన్న డేటాతో కలిపి మొత్తం 99.75 శాతం డిజిటైజేషన్ పూర్తయిందని తెలిపారు. మిగిలిన ప్రక్రియను కూడా నిర్ణీత గడువులో పూర్తి చేసి జిల్లాలో తప్పులేని ఓటరు జాబితాను సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

# ఈ నెల 17వ తేదీన ఇస్కాన్ జగన్నాథుని రథయాత్ర



**రాజమహేంద్రవరం , పెన్ పవర్, జూలై 14:** ఇస్కాన్ ఆధ్వర్యంలో నిర్వహించే శ్రీ జగన్నాథ రథయాత్రకు ముహూర్తం ఖరారైంది. ఈ నెల 17వ తేదీన మధ్యాహ్నం శ్యామలానగర్ జేఎన్ రోడ్‌లోని రామాలయం నుంచి ప్రారంభమయ్యే రథయాత్ర, నగరంలోని ప్రధాన వీధుల గుండా భక్తుల హరినామ సంకీర్తనల మధ్య వైభవంగా సాగి ఇస్కాన్ మందిరానికి చేరుకుంటుంది.
ఈ సందర్భంగా స్తానిక ఇస్కాన్ మందిరంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఇస్కాన్ ప్రతినిధులు రవీంద్ర చైతన్య దాస్, హేమ నిమాయి దాస్ మాట్లాడుతూ, జగన్నాథుడు, బలభద్రుడు, సుభద్రాదేవి ఉత్సవ విగ్రహాలను అలంకరించిన రథంలో ఊరేగిస్తామని తెలిపారు. యాత్రలో భజనలు, హరినామ సంకీర్తనలు, ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయని చెప్పారు.
రథయాత్రలో పాల్గొనే భక్తులకు మహాప్రసాదం పంపిణీతో పాటు అవసరమైన తాగునీరు, వైద్య సదుపాయాలు, స్వచ్ఛంద సేవకుల సహకారం అందుబాటులో ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. యాత్ర విజయవంతం కోసం ఇప్పటికే విస్తృత ఏర్పాట్లు జరుగుతున్నాయని, వివిధ సేవా బృందాలు సమన్వయంతో పనిచేస్తున్నాయని వెల్లడించారు.
ఇస్కాన్ ఛైర్మన్ సత్య గోపీనాథ్ దాస్ నాయకత్వంలో జరుగుతున్న ఈ రథయాత్రలో నగర ప్రజలు, భక్తులు, యువత పెద్ద ఎత్తున పాల్గొని ఆధ్యాత్మిక వేడుకను విజయవంతం చేయాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసీఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# అస్సాగోని తరిమికొట్టాలి....బాధితులను ఆదుకోవాలి





### ప్రజాభిప్రాయ సేకరణలో స్థానికుల మొర

**గోకవరం పెన్ పవర్ జులై 14:-** తూర్పుగోదావరి జిల్లా, గోకవరం మండలం, గుమ్మళ్ళదొడ్డిలో మంగళవారం అస్సాగో బాధితులు తమ నిరసనను మరొక్కసారి వ్యక్తపరిచారు. అస్సాగో యాజమాన్యం ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచే యోచనతో చేసుకున్న దరఖాస్తుపై రాజమహేంద్రవరం ఆర్డీవో శివరాముడు నేతృత్వంలో ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు.ఈ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో గుమ్మళ్ళదొడ్డి, బావాజీపేట, వెదురుపాక, అచ్యుతాపురం గ్రామాలకు చెందిన స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని, కంపెనీ వల్ల ఇప్పటికే తాము ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులకు తెలియజేశారు.

### కంపెనీ పార్కింగ్ స్థలంలో ఏర్పాటు పై మండిపాటు

ప్రభుత్వ అధికారులు నిర్వహించాల్సిన ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహణకు ప్రభుత్వ స్థలాలు గాని, ప్రభుత్వ కార్యాలయాలు గాని లేవా అంటూ స్థానికులు మండిపడ్డారు. అస్సాగో కంపెనీకి సంబంధించిన పార్కింగ్ స్థలంలో ఈ సమావేశం ఏర్పాటు చేయడం తీవ్ర చర్చనీయాంశమైంది. అధికారులే తమ గ్రామాన్ని అస్సాగో కంపెనీకి అమ్మేశారు అనడానికి కార్యక్రమం నిర్వహణ వేదికే నిదర్శనమని స్థానిక యువత మండిపడ్డారు.

### భూగర్భ జలాలు అడుగంటుతున్నాయి

ఇప్పటికే నిత్యం పది లక్షల లీటర్ల వరకు నీటిని భారీ మోటార్ల సహాయంతో భూగర్భ జలాలను కంపెనీలో వినియోగిస్తున్నారని, ఫలితంగా తమ గ్రామంలో బోరు బావులు పనిచేయడం లేదని, తాగు సాగు నీటికి తీవ్ర ఎద్దడి ఏర్పడుతుందని స్థానిక రైతులు అధికారుల ముందు కన్నీటి పర్యంతమయ్యారు.

### నిత్యం 157 టన్నుల కార్బన్డయాక్సైడ్ ఏమవుతుంది

ఇప్పటివరకు తయారవుతున్న ఇతనాల్ వల్ల సుమారు 157 టన్నుల కార్బన్డయాక్సైడ్ విడుదలవుతున్నట్లు కంపెనీ యాజమాన్యం ఒప్పుకుందని, కానీ ఈ కార్బన్ డయాక్సైడ్ ను పరిసర ప్రాంతాల్లోనే విడిచిపెట్టడం తీవ్ర భయాందోళనకు గురిచేస్తుందని గ్రామస్తులు అధికారులకు వివరించారు. కంపెనీని మరింత విస్తరింప చేస్తే వాయు కాలుష్యంతో పరిసర ప్రాంతం క్యాన్సర్ కారక రోగాలతో నిత్యం మరణాలు సంభవిస్తాయని విద్యావేత్తలు అభిప్రాయం పడ్డారు.

### భారీ శబ్దాలతో భయభ్రాంతులకు గురవుతున్నాము

రాత్రి సమయంలో కంపెనీ నుండి వస్తున్న భారీ శబ్దాల వల్ల తీవ్ర భయాందోళన గురవుతున్నామని, చిన్నారులు నిద్రపోకుండా ఏడుస్తున్నారని కంపెనీ సమీపంలోని దళిత పేటకు చెందిన మహిళలు అధికారులకు తెలియజేశారు.

### పోలీసుల తీరు పై విమర్శలు

ఒకపక్క అధికారులు ప్రజాభిప్రాయ సేకరణకు వచ్చి, తమ అభిప్రాయాలను తెలియజేయాలని ప్రచారం చేస్తే, పోలీసులు మాత్రం దౌర్జన్యంగా కొందరిని హౌస్ అరెస్టులు చేయడంపై గ్రామస్తులు తీవ్రస్థాయిలో పోలీసులను తప్పుపట్టారు. ప్రజాస్వామ్యంలో ఉన్న తమకు తమ సమస్యలను అధికారులకు తెలియజేసుకునే భావ ప్రకటన స్వేచ్ఛ కూడా లేకుండా పోలీసులు ప్రవర్తిస్తున్న తీరుపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. గత రెండు సంవత్సరాలుగా స్థానికులపై కేసులు పెట్టి బెదిరింపు ధరణిలో పోలీసుల వ్యవహార శైలిని గ్రామస్తులు వ్యతిరేకించారు.

### స్మశానంలో 30మంది కి ఉద్యోగాలు

కేవలం ఒకరిద్దరి లాభాల కోసం, నాలుగు గ్రామాలను స్మశానాలుగా మార్చి, 30 మందికి ఉద్యోగాలు ఇచ్చామని గొప్పలు చెప్పడం చాలా దారుణమని స్థానికులు అధికారులకు తెలిపారు. ఐవోసీఎల్, హెచ్పిసిఎల్ ప్లాంట్లను ఆనుకొని నిత్యం నిప్పుల కొలిమితో ఉండే ఇతనాల్ ప్లాంట్ కు ఏ విధంగా అనుమతులు మంజూరు చేశారని, ఆర్డీవో శివరాముడిని స్థానికులు ప్రశ్నించారు.

### దశలవారీగా ఉద్యమం ప్రారంభం

ఇప్పటికే ఉన్న కంపెనీ వల్ల చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, ఈ కంపెనీని ఇక్కడి నుండి తరలించడానికి త్వరలో దశలవారీగా ఉద్యమాన్ని తిరిగి ప్రారంభిస్తామని, కంపెనీ సామర్థ్యాన్ని పెంచడానికి ఏ విధమైన అనుమతులు ఇవ్వకూడదని అధికారులకు తెలియజేశారు.

### ఆర్డీవో ఎదుట బాధితుల నిరసన

తమ సమస్యలను లిఖితపూర్వకంగా ఆర్డిఓ శివరాముడికి తెలియజేసిన అనంతరం, స్టేజిపైనే గుమ్మళ్ళదొడ్డికి చెందిన కొందరు నిరసన గళాన్ని విడిపించారు. కంపెనీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అప్రమత్తమైన పోలీసులు వారిని నిలువరించే ప్రయత్నం చేశారు.

### కార్యక్రమం మధ్యలోనే వెనుదిరిగిన బాధితులు

కంపెనీ సమీప గ్రామాలకు చెందిన బాధితులు అందరూ ప్రజాభిప్రాయసేకరణలో పాల్గొని, తమ సమస్యలను అధికారులకు తెలియజేసిన వెంటనే కార్యక్రమాన్ని వ్యతికిస్తూ, నినాదాలు చేసుకుంటూ, సభా ప్రాంగణం నుండి వెనుదిరిగారు. దీనితో కార్యక్రమం రసాభాసగా మారింది.




### అస్సాగో సిబ్బంది కుప్పిగంతులు బట్టబయలు అయ్యాయి


ప్రజాభిప్రాయ సేకరణలో అస్సాగో సిబ్బంది కుప్పిగంతులు బట్టబయలు అయ్యాయి. ఈ కంపెనీతో తమకు చాలా లాభాలు ఉన్నాయని గుమ్మళ్లదొడ్డికి చెందిన ఒక మహిళ మాట్లాడటానికి ప్రయత్నించగా, బాధితులు అడ్డుకున్నారు. ఆ మహిళ అదే కంపెనీలో ఉద్యోగిగా పనిచేస్తుందని, వారందరికీ కంపెనీ యాజమాన్యం ముందుగానే స్క్రిప్ట్ రాసి ఇచ్చిందని అధికారులకు తెలియజేశారు. దీంతో ఆ మహిళతో పాటుగా, అచ్చుతాపురం కి చెందిన మరొక ఉద్యోగి మాట్లాడకుండానే వెనుతిరిగాడు. కంపెనీ సిబ్బంది ఇంత దిగజారి ప్రవర్తించడం పట్ల అధికారులు సైతం సైలెంట్ గా ఉండిపోయారు.

### విందు భోజనాలతో మెప్పు పొందే ప్రయత్నం

అస్సాగో సిబ్బంది మాత్రం, ప్రజాభిప్రాయ సేకరణలో తీవ్ర విమర్శలు ఎదుర్కొని, గ్రామాలను స్మశానాలుగా మార్చద్దని స్థానికులు కన్నీటి పర్యటమైనప్పటికీ, తమ బాస్ మెప్పుకోసం ఒకరిద్దరు ఉద్యోగులు విందు భోజనాలు ఏర్పాటు చేసి, గ్రామస్తులను తినమని బ్రతిమాలారు. స్థానికులు తినకపోవడంతో, ప్రధాన రహదారిపై వెళ్లే ప్రయాణికులను ఆపి మరీ భోజనాలు పెట్టారు.

# పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలని ప్రత్యేక పూజలు







నాయకులను శాలువాలతో సత్కరించారు.


**పెన్ పవర్, ద్వారకాతిరుమల । జులై 14**
జనసేన పార్టీ అధ్యక్షుడు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకుని తిరిగి ప్రజాసేవలోకి రావాలని ఆకాంక్షిస్తూ ద్వారకాతిరుమల మండల జనసేన పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.
కొద్దిరోజుల క్రితం ముంబైలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో పవన్ కళ్యాణ్ భుజానికి శస్త్రచికిత్స చేయించుకున్న నేపథ్యంలో, ఆయన త్వరితగతిన కోలుకోవాలని ద్వారకాతిరుమల శ్రీ కండేగలమ్మ అమ్మవారి ఆలయంలో పవన్ కళ్యాణ్ గోత్రనామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో పాల్గొన్న గోపాలపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జి దొడ్డిగర్ల సువర్ణరాజు మాట్లాడుతూ, రాష్ట్ర అభివృద్ధి కోసం, ప్రజల సంక్షేమం కోసం, పార్టీ కార్యకర్తల కోసం పవన్ కళ్యాణ్ ఎంతో శ్రమించారని అన్నారు. ఆయన సంపూర్ణ ఆరోగ్యంతో త్వరగా కోలుకుని మళ్లీ ప్రజాక్షేత్రంలోకి రావాలని కోరుతూ ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు.
నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లోని ప్రముఖ దేవాలయాలతో పాటు చర్చిలు, మసీదుల్లో కూడా పవన్ కళ్యాణ్ ఆరోగ్యాన్ని ఆకాంక్షిస్తూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. కార్యకర్తల ఆశీస్సులతో పవన్ కళ్యాణ్ త్వరలోనే ప్రజాసేవలోకి తిరిగి వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.
ఈ కార్యక్రమంలో మండల జనసేన పార్టీ నాయకులు, వీర మహిళలు, జనసైనికులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం దేవాలయ నిర్వాహకులు చిలుకూరి ధర్మారావు దొడ్డిగర్ల సువర్ణరాజుతో పాటు పలువురు

## నవభారత్ ఖాట లో రైతులపై వివక్ష



**జీలుగుమిల్లి, పెన్ పవర్, జులై 14;** నవభారత్ పామాయిల్ ఖాట లో కొంతమంది రైతులపై యాజమాన్యం వివక్ష చూపుతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం జీలుగుమిల్లి నవభారత్ పామాయిల్ ఖాట లో సన్నకారు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్ద రైతులు కైతే పామాయిల్ గెలలు వేరు చేయకుండా కాటా వేస్తున్నారని ,చిన్న రైతులను నవభారత సిబ్బంది ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పామాయిల్ గెలలు పంటకు రాలేదని మా గెలలు వేరు వేస్తున్నారని అన్నారు .వేరు వేసిన గెలలు వాళ్ళు తీసుకునే ,గెలలు ఒకేలా ఉంటున్నాయని అంటున్నారు. ఇక్కడ పనిచేసే సిబ్బంది రైతులపై దురుసుగా ప్రవర్తిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై నవభారత్ అధికారులు దృష్టి పెట్టి ఆ సమస్యను పరిష్కరించాలని రైతులు పూనం రామకృష్ణ ,పండు హరిబాబు, దేవ లక్ష్మణ్ కోరుతున్నారు.

## పారిశుధ్ధ్య పనులను సక్రమంగా నిర్వహించాలి



**కమిషనర్ రాహుల్ మీనా**

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, జూలై 14:**నగరంలో పారిశుద్ధ్య పనులు నిరంతరం సమర్ధవంతంగా నిర్వహించి ప్రజలకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలని కమిషనర్ రాహుల్ మీనా ఆదేశించారు. మంగళవారం ప్రజారోగ్య అధికారులతో కలిసి జీ అండ్ టీ రోడ్డులో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య చర్యలు, రహదారుల పరిశుభ్రతను తనిఖీ చేసి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. పారిశుద్ధ్య కార్మికులంతా ఉదయం 7 గంటల కల్లా తమకు అప్పటించిన ప్రాంతాల్లో రోడ్లను శుభ్రం చేయాలని, తరచుగా చెత్త వేస్తున్న ప్రాంతాలను గుర్తించి స్థానికులకు అవగాహన కల్పించాల న్నారు. ముఖ్యంగా రోడ్ల వెంబడి, ఫుట్ పాత్ లు, డివైడర్లలో ఎక్కడా చెత్త ఉండకూడదన్నారు. పారిశుధ్ధ్య కార్మికులు, పర్యవేక్షణ సిబ్బంది బాధ్యతగా పనిచేస్తేనే వందశాతం స్వచ్ఛతను సాధించవచ్చన్నారు. అనంతరం క్వారీ మార్కెట్ జంక్షన్ లోని అన్న క్యాంటీన్ ను సందర్శించి అక్కడి నిర్వహణ, ఆహార నాణ్యత, పరిశుభ్రతను పరిశీలించారు. పేదలకు ప్రభుత్వం అందిస్తున్న ఆహార సేవలను ప్రతిఒక్కరికి అందించాలని సిబ్బందికి సూచించారు. క్యాంటీన్ పరిసరాలు, త్రాగునీటి సౌకర్యాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. ఆహార నాణ్యత, పరిశుభ్రత ప్రమాణాల విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని స్పష్టం చేశారు. ప్రజలు కూడా భోజన అనంతరం వ్యర్థాలను బిన్ లలో వేయవలసిందిగా సూచించారు. ఆయన వెంట ప్రజారోగ్య అధికారులు, పారిశుద్ధ్య సిబ్బంది ఉన్నారు

## గొడ్డలి పార్టీ విధ్వంసానికి కేరాఫ్ అడ్రస్



- నగరంలో పుంజుకున్న అభివృద్ధి పనులు
- మీడియా సమావేశంలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

**రాజమహేంద్రవరం : పెన్ పవర్, జులై 14;** గత రెండేళ్లలో నగరంలో అన్ని రంగాల్లో అభివృద్ధి పనులు పుంజు కుంటు న్నాయని, మన వార్డులో -- మన ఆదిరెడ్డి కార్యక్రమం చేపట్టి ప్రజాపాలనకు కొత్త గా నాంది పలికామని సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. ప్రజల వద్దకే వెళ్లి సమస్యలను తెలుసుకుని పరిష్కారి స్తున్నామన్నారు. ది. రాజ మండ్రి ప్రెస్ క్లబ్‌లో మంగళ వారం మీడియా సమావే శంలో ఆయన మాట్లాడారు. ఓటరు జాబితా డిజిట లైజేషన్ ప్రక్రియలో తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి పార్టీలు బాధ్యతాయుతంగా వ్యవహరించాయన్నారు. ప్రతి బూత్ లో బీఎల్‌ఏలు, బీఎల్‌ఓలతో సమన్వయం చేసుకుంటూ పారదర్శకంగా ప్రక్రియను పూర్తి చేశామని తెలిపారు. సుమారు 90 శాతం డిజిటలైజేషన్ పూర్తయదన్నారు. ప్రతిపక్ష పార్టీల ఓట్లను వివక్ష లేకుండా డిజిటలైజ్ చేయడం ప్రజాస్వామ్యానికి గౌరవమన్నారు. గొడ్డలి పార్టీ విధ్వంసానికి కేరాఫ్ అడ్రస్ గా ప్రజలు భావిస్తున్నా రన్నారు. కార్పొరేషన్ ఎన్నికలపై ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసుకుంటదన్నారు.ప్రతిపక్షానికి చెందిన వారు తనపై ఈవీఎం ఎం ఎల్ ఏ అంటూ ఆరోపణలు చేస్తున్నారని, "ఈ వి ఎం అంటే ఎవ్రీ ఓటర్ మ్యాన్ డేట్" అని వ్యాఖ్యానించారు.

పుంజుకున్న అభివృద్ధి పనులు...

నగరాన్ని స్పోర్ట్స్ హబ్ హామీ మేరకు రూ.52 కోట్లతో మల్టీపర్పస్ ఇండోర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణాన్ని ప్రారంభించా మని, మరో రూ.14 కోట్ల పనులు జరుగుతు న్నాయని, రూ.28 కోట్ల పని టెండర్ దశలో ఉందన్నారు. గోదావరి రివర్‌ఫ్రంట్ ఫేజ్-1 పనులు ఫేజ్-1 నెల రోజుల్లో పూర్తవుతాయన్నారు. పద్మావతి ఘాట్ మరమ్మతులు, సుందరీకరణ కోసం రూ.3 కోట్లతో టెండర్లు పిలిచామని, రూ.100 కోట్లతో అఖండ గోదావరి ప్రాజెక్టు కొనసాగుతోం దన్నారు. ఆరోగ్యకర నగరం లక్ష్యంగా పారిశుధ్యం, డ్రైనేజీ, పార్కుల అభివృద్ధి పై దృష్టి పెట్టామని ఎమ్మెల్యే తెలిపారు. నగరంలో 33 పార్కులను యోగా, స్పోర్ట్స్, థీమ్‌లతో అభివృద్ధి చేస్తున్నా మన్నారు. పుష్కరాల కోసం మంజూరైన రూ.580 కోట్లలో రూ.140 కోట్లు డ్రైనేజీ వ్యవస్థ ఆధునీకరణ కే కేటాయించామని వెల్ల డించారు. గత ప్రభుత్వంలో మరణించిన, రిటైర్ అయిన కార్మికుల స్థానాల్లో కూటమి ప్రభుత్వం 79 మంది కుటుంబ సభ్యులకు కార్పొరేషన్‌లో ఉద్యోగాలు కల్పించిందన్నారు. రిక్షా కార్మికుల వేతనాలను రూ.9 వేల నుంచి రూ.15 వేలకు, 54 మంది డ్రైవర్ల వేతనా లను రూ.15 వేల నుంచి రూ.18,500కు పెంచామని తెలిపారు. ప్రభుత్వా సుపత్రిలో ఫోరెన్సిక్ విభాగం బలోపేతంపై చర్యలు ప్రారంభించా మన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ హాస్టళ్ల అభివృద్ధికి మొత్తం రూ. 6.34 కోట్లు సమీకరించా మని, రూ.1.34 కోట్లు సీఎస్‌ఆర్ నిధులు తీసు కొచ్చామని వివరించారు. బీసీ బాలికల హాస్టల్‌లో 18 టాయిలెట్లతో పాటు డైనింగ్ షెడ్, ఇతర సౌకర్యాలు కల్పించామన్నారు.ఎస్టీ బాలురు, బాలికల హాస్టళ్లకు రూ.2.5 కోట్లతో కొత్త భవనాల నిర్మాణానికి పనులు ప్రారంభ మవుతాయని తెలిపారు. మోరంపూడి మున్సిపల్ పాఠశాలలో రూ.20 లక్షలతో కొత్త తరగతి గదులు నిర్మించామన్నారు. మైనారిటీ విద్యార్థుల ఉర్దూ బోధన కోసం 3 ఉర్దూ ఉపాధ్యాయులను నియమించామని చెప్పారు. జీవకారుణ్య సంఘం, దేవాలయాల ఆస్తుల పరిరక్షణకు చట్టబద్ధంగా చర్యలు తీసుకుంటు న్నామన్నారు. 21, 22, 23 వార్డుల మురుగు నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతున్నా మన్నారు. హైటెక్ బస్‌స్టాండ్, లోతట్టు ప్రాంతాల్లో రూ.5 కోట్లతో ప్రధాన డ్రైన్ నిర్మిస్తామన్నారు. ముందుగా ఇటీవల మృతి చెందిన రిపోర్టర్ రత్న కిషోర్ ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం వహించారు. ప్రెస్ క్లబ్‌కు ఎన్నికైన నూతన కార్యవర్గానికి శు భాకాంక్షలు తెలిపారు. ఈ మీడియా సమావేశంలో నాయకులు , నక్కా చిట్టిబాబు, కాశీ నవీన్ కుమార్, ద్వారా పార్వతి సుందరి, ఉప్పులూరి జానకి రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరి రచ్చబండ వద్ద గంగాలమ్మ వారికి పూజలు హోమాలు..





**అడ్డతీగల, పెన్ పవర్, జూలై 14;** అడ్డతీగల మండలం పైడి పుట్ట అల్లూరి శ్రీరామరాజు రచ్చబండ ఆవరణంలో కొలువై ఉన్న శ్రీ మాతృ గంగాలమ్మ తల్లి ప్రాంగణంలో మంగళవారం అమావాస్య ను పురస్కరించుకొని పూజలు, హోమాలు నిర్వహించారు. బ్రహ్మశ్రీ అయ్యప్ప పురోహితులు వేదమంత్రచారణనడుమ పూజా కార్యక్రమాలు, హోమాలు నిర్వహించారు. గ్రామంలో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆయన ఆశీస్సులను ఇచ్చారు. ఈ పూజ హోమాధి కార్యక్రమాల్లో అల్లూరి వంశీకులు అల్లూరి మనుమడు అల్లూరి. శ్రీరామరాజు కుటుంబ సమేతంగా పాల్గొని ఈ పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ప్రతి నెల అమావాస్య రోజున పూజలు, హోమాలు నిర్వహిస్తామని, అల్లూరి శ్రీరామరాజు యువజన సంఘం వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పవన్ గిరి స్వామీజీ తణుకు. వెంకటరామయ్య దంపతులు, వి. నాగార్జున, పరదా. సోమన్న దొర దంపతులు, పరదా. పార్వతీ దంపతులు, గ్రామస్తులు పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.?

## ఎమ్మార్వో జీవీ సుబ్బారావుకు జనసేన నాయకుల సత్కారం



**పెన్ పవర్, ద్వారకాతిరుమల । జులై 14:**ద్వారకాతిరుమల మండల తహసీల్దార్, మండల రెవెన్యూ అధికారి (ఎమ్మార్వో) జీవీ సుబ్బారావును జనసేన పార్టీ నాయకులు మంగళవారం ఘనంగా సత్కరించారు.
ద్వారకాతిరుమల మండలం పి. కన్నాపురం గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా అభివృద్ధికి నోచుకోని ఎస్సీ స్మశానవాటికకు దారి కల్పించడంలో అహర్నిశలు కృషి చేసి కీలక పాత్ర పోషించినందుకు గోపాలపురం నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జి దొడ్డిగర్ల సువర్ణరాజు, జనసైనికులు ఆయనను శాలువాతో సన్మానించి అభినందించారు.
అలాగే, ద్వారకాతిరుమల మండల ప్రజలు అందజేసిన రెవెన్యూ సమస్యలకు సంబంధించిన వినతిపత్రాలపై వెంటనే స్పందిస్తూ పరిష్కారం కోసం కృషి చేస్తున్న తహసీల్దార్ సుబ్బారావును ఈ సందర్భంగా సువర్ణరాజు ప్రత్యేకంగా అభినందించారు.
పి. కన్నాపురం ఎస్సీ స్మశానవాటికకు దారి ఏర్పాటులో రైతులను ఒప్పించి సమస్య పరిష్కారానికి తహసీల్దార్ జీవీ సుబ్బారావు చేసిన కృషి ప్రశంసనీయమని సువర్ణరాజు పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల నాయకులు, జనసైనికులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ పని చేయాలి: దొడ్డిగర్ల సువర్ణరాజు



**పెన్ పవర్, ద్వారకాతిరుమల । జులై 14:**అంబేద్కర్ ఆశయాలను ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ సమాజ సేవకు కట్టుబడి పని చేయాలని గోపాలపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జి దొడ్డిగర్ల సువర్ణరాజు పిలుపునిచ్చారు.
ద్వారకాతిరుమల మండలం తిమ్మాపురం విర్ట్ హాస్పిటల్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన అంబేద్కర్ మిషన్ కార్యాలయాన్ని ఆయన మండల జనసేన పార్టీ నాయకులతో కలిసి మంగళవారం ప్రారంభించారు.
ఈ సందర్భంగా సువర్ణరాజు మాట్లాడుతూ, నేటి యువత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను అనుసరిస్తూ సమాజ అభ్యున్నతికి కృషి చేయాలని సూచించారు. ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికీ అండగా నిలుస్తూ అంబేద్కర్ మిషన్ చేపట్టే సేవా కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.
పేదలు, అణగారిన వర్గాలకు జరుగుతున్న అన్యాయాలపై నిరంతరం పోరాడుతూ, వారి హక్కుల పరిరక్షణకు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల నాయకులు, అంబేద్కర్ మిషన్ ప్రతినిధులు, జనసైనికులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన జడ్పిటిసి శామ్యూల్‌ను పరామర్శించిన జనసేన నాయకులు



**పెన్ పవర్, ద్వారకాతిరుమల, జులై 14:**
ద్వారకాతిరుమల జడ్పిటిసి సభ్యులు చిగురుపల్లి శామ్యూల్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా, స్థానిక విరుడు ఆసుపత్రిలో మంగళవారం ఆయనకు శస్త్రచికిత్స నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ గోపాలపురం నియోజకవర్గ ఇన్‌చార్జి దొడ్డిగర్ల సువర్ణరాజు నేతృత్వంలో మండల జనసేన పార్టీ నాయకులు ఆసుపత్రికి వెళ్లి శామ్యూల్‌ను పరామర్శించారు.
ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా పూర్తిగా కోలుకుని తిరిగి ప్రజాసేవలో పాల్గొనాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల జనసేన పార్టీ నాయకులు, వీర మహిళలు పాల్గొన్నారు.

## వీరవరంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం...




**అడ్డతీగల, పెన్ పవర్, జూలై14:** అడ్డతీగల మండలం వీరవరం గ్రామంలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమంల అధికారులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సి.హెచ్ శివ శ్రీనివాస్ మాట్లాడుతూ పంట వేసిన ప్రతి రైతు తప్పనిసరిగా ఈ పంట నమోదు చేయించుకోవాలని రైతులకు తెలియజేశారు. యూరియా కి సంబంధించి ఆన్లైన్ విధానంలో ఏపీ ఏ.ఐ.ఎం.ఎస్ ద్వారానే పంపిణీ జరుగుతుందని శివ శ్రీనివాస్ తెలిపారు . ఇప్పటికే ఈ విధానాన్ని అడ్డతీగల పి.ఎసి.ఎస్ సొసైటీ మరియు మన గ్రోమోర్ సెంటర్ ద్వారా అమలు చేస్తున్నారని, రాబోయే రోజుల్లో రైతు సేవా కేంద్రాల ద్వారా కూడా పంపిణీ చేసేందుకు ప్రణాళికను సిద్ధం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వి ఏ ఏ కల్పన మరియు రైతు, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు

## ఓటర్ల 'ఎస్.ఐ.ఆర్' గడువు పొడిగింపు: కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం..



**అడ్డతీగల పెన్ పవర్, జూలై14:** ఆంధ్రప్రదేశ్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక ముమ్మర సవరణ ప్రక్రియ గడువును కేంద్ర ఎన్నికల సంఘం పొడిగించింది అని అడ్డతీగల తాసిల్దార్ కే. తేజస్విని తెలిపారు. ముందుగా నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం ఈ గడువు జూలై 14 అర్ధరాత్రితో ముగియాల్సి ఉండగా, రాజకీయ పార్టీల విజ్ఞప్తులు మేరకు మరియు క్షేత్రస్థాయి పరిస్థితులను పరిగణనలోకి తీసుకున్న ఈసీ.. ఈ నెల 24వ తేదీ (జూలై 24) వరకు గడువును పొడిగిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది అని తాసిల్దార్ తెలిపారు. ఓటర్ల నమోదు, మార్పులు చేర్పులకు సంబంధించిన ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియ ఇంకా కొన్ని జిల్లాల్లో పూర్తి కాకపోవడం, భారీగా దరఖాస్తులు పెండింగ్‌లో ఉండటంతో, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈవో) కూడా కేంద్ర ఎన్నికల సంఘానికి గడువు పొడిగించాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఈసీ, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే లక్ష్యముగా గడువును పెంచుతూ ఆదేశాలు జారీ చేశారన్నారు. ఈ అదనపు గడువును ఉపయోగించుకుని పెండింగ్‌లో ఉన్న డిజిటలైజేషన్ పనులను వేగంగా పూర్తి చేయాలని, క్షేత్రస్థాయి అధికారులకు ఆదేశాలు అందాయని తాసిల్దార్ తేజస్విని తెలిపారు.

## జిల్లా టిడిపి కార్యాలయ పనులను పరిశీలించిన జిల్లా అధ్యక్షుడు బొడ్డు



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, జూలై 14:** రాజమండ్రి పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ నూతన కార్యాలయ నిర్మాణ పనులను ఈరోజు రూడా చైర్మన్, తూర్పుగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, రాజానగరం నియోజకవర్గ ఇన్‌చార్జ్ బొడ్డు వెంకటరమణ చౌదరి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్యాలయ నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించి, పనులు నాణ్యతతో పాటు వేగంగా పూర్తి చేయాలని సంబంధిత బాధ్యులకు సూచించారు. పార్టీ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, నాయకులకు అన్ని విధాలా ఉపయోగపడేలా ఆధునిక సౌకర్యాలతో కార్యాలయాన్ని తీర్చిదిద్దాలని పేర్కొన్నారు.
తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కార్యాలయం ఒక సమన్వయ వేదికగా నిలిచి, ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని బొడ్డు వెంకటరమణ చౌదరి తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శశి అధ్యాపకుడికి పీహెచ్.డి పట్టా



**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. జులై 14:** తాడేపల్లిగూడెంలోని శశి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ ఇంజినీరింగ్ భౌతిక శాస్త్ర విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న శ్రీ సరిదే ఆంజనేయ వరప్రసాద్‌కు డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ (పీహెచ్.డి.) పట్టా లభించింది. శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం, అనంతపురం భౌతిక శాస్త్ర విభాగానికి చెందిన విశ్రాంత ఆచార్యులు ప్రొఫెసర్ ఆర్. జీవన్ కుమార్ పర్యవేక్షణలో ఆయన "స్టడీ ఆఫ్ సాలిడ్ స్టేట్ ప్రాపర్టీస్ ఆఫ్ మాంగనీస్ మెగ్నీషియం జింక్ ఫెర్రైట్ ఫర్ సప్రెషన్ ఎలక్ట్రో మాగ్నెటిక్ ఇంటర్ఫరెన్స్" అనే అంశంపై పరిశోధన పూర్తి చేశారు. ఈ పరిశోధనకు సంబంధించిన ప్రయోగాత్మక పనులు శశి భౌతిక శాస్త్ర విభాగంలోని నానోమెటీరియల్స్ అండ్ నానోమాగ్నెటిజం రీసెర్చ్ లాబొరేటరీలో నిర్వహించబడ్డాయి. నానో ఫెరైట్ పదార్థాల ఘనస్థితి, అయస్కాంత లక్షణాలు మరియు ఎక్స్-బ్యాండ్ పరిధిలో నియంత్రణకు సంబంధించిన ఈ పరిశోధన విశిష్ట ఫలితాలను అందించింది.
ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ బురుగుపల్లి వేణుగోపాల కృష్ణ, వైస్ చైర్మన్ మేక నరేంద్ర కృష్ణ, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎం.డి. ఇస్మాయిల్, విభాగాధిపతులు, అధ్యాపకులు మరియు సిబ్బంది శ్రీ సరిదే ఆంజనేయ వరప్రసాద్‌ను అభినందించారు.

02
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
శుభాకాంక్షలు యాడ్స్
కేవలం
యాడ్ 300/-
'పోస్టుకార్డు సైజు '
'పొ. 12 సెం.మీ, వె.16 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## భవిత కేంద్రంలో ఫాస్ట్ జోన్ చైర్ పర్సన్ లయన్ రోజా రమణి పుట్టినరోజు వేడుకలు.








**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. జులై 14:** తాడేపల్లిగూడెం భవిత దివ్యాంగుల శిక్షణ కేంద్రంలో కేంద్రం లో లయన్ ఇంద్ర వాణి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించి పేరిచర్ల ఫౌండేషన్ సహకారం తో దివ్యాంగుల పిల్లలకు నోట్ బుక్స్, పెన్సిల్స్, పలకలు స్వీట్స్, చాక్లెట్స్, బిస్కెట్స్ అందజేసి లయన్ ఇంద్ర వాణి మాట్లాడుతూ చిన్నారుల తరుపున లయన్ రోజా రమణి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి దివ్యాంగుల పిల్లలకు మనో దైర్యం కల్పించి ఉల్లాసం కోసం ఈ సేవా కార్యక్రమం నిర్వహించడం చిన్నారులతో కొంత టైం ఉండి పిల్లలతో మాట్లాడటం సంతోషాన్ని కలిగించిందని సమాజంలో ప్రతి ఒక్కరు నార్మల్ పిల్లతో సమానంగా దివ్యాంగుల పిల్లలను గౌరవించి వారి విద్య అభివృద్ధికి సహాయ సహకారాలు అందించినట్లయితే చిన్నారుల జీవితాల్లో వెలుగును నింపిన వారు అవుతామని తాడేపల్లిగూడెం డైమండ్స్ లయన్స్ క్లబ్ మరియు పేరిచర్ల ఫౌండేషన్ తరపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. దివ్యాంగుల పిల్లల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలోభవిత కేంద్రం ప్రత్యేక ఉపాధ్యాయులు ఎస్ కే బాల ఈశ్వరయ్య, ఎం చంద్ర కుమారి, డైమండ్స్ క్లబ్ జాయింట్ ట్రెజరర్ లయన్ తమ్మాబత్తుల సత్యనారాయణ ఉపాధ్యాయులు రామకృష్ణ అంగన్వాడి టీచర్ సత్యవతి, రత్నకుమారి, ఉషా దుర్గ, దివ్యాంగుల పిల్లలు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఆవ వాంబే గృహాల వద్ద మున్సిపల్ స్థలం ఆక్రమణ



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, జూలై 14**
మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఒకపక్క మున్సిపల్ స్థలాల ఆక్రమణలపై మున్సిపల్ అధికారులు ఒక పాదం మోపుతుండగా, మరోపక్క అదే మున్సిపల్ అధికారుల సహకారంతో విలువైన మున్సిపల్ స్థలాలు యేద్దేచ్ఛగా ఆక్రమణలు జరుగుతున్నాయి. స్థానిక 16 వార్డు ఆవ వాంబే కాలనీలో సుమారు 3.85 ఎకరాల స్థలంలో కొంతమంది రాజకీయ నేతలు, ప్రైవేట్ వ్యక్తులు ఎర్త్ పిల్లింగ్ చేస్తున్నారు. ఇదే అదునుగా కాలనీ రోడ్డుని చేర్చి మున్సిపల్ కార్పొరేషన్ సిమెంట్ రోడ్డు వెంబడి ఉన్న సుమారు అర ఎకరం పైబడి స్థలాన్నీ ప్రైవేట్ భూ యజమానులు ఆక్రమించారని స్థానిక కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. మున్సిపల్ కార్పొరేషన్ స్థలంలో గత పది ఏళ్ళు గా కాలనీ వాసులు పెంచిన వృక్షాలను, కొబ్బరి మామిడి, నేరేడు చెట్లను నిర్మించుకున్న చిన్న,చిన్న ఆలయాలను భూ యజమానులు నిర్ధాక్షణ్యంగా కూల గొట్టారని వాపోయారు. కాలనీ గృహ సముదాయా నికి సంబంధించి కనెక్టింగ్ డ్రైనేజీ నిర్మించాల్సి ఉండగా మున్సిపల్ స్థలం ఆక్రమణకు గురి కావడంతో డ్రైనేజీ నిర్మించే ఆకాశం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలం వస్తే ఈ ప్రాంతమంతా లోతట్టు ప్రాంతంగా ఉండి వర్షం నీరు మురుగునీరు ముంపు గురవుతుందని స్థానికులు పేర్కొంటున్నారు. ఇప్పటికే వాంబే కాలనీలోని గృహాలన్ని డ్రైనేజీల మీద ఆక్రమణలు చోటు చేసుకోవడంతో మురుగు నీరు రోడ్డుల, వీదుల్లోనూ చేరుతుందని స్థానికులు వాపోతున్నారు. ఇకనైనా మున్సిపల్ ఉన్నతాధికారులు మున్సిపల్ స్థలం ఆక్రమణను తొలగించే విధంగా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాలు, స్థానికులు, మహిళలు కోరుతున్నారు కోరుతున్నారు.

## అదనపు అనుమతులు కాదు! అసలు పరిశ్రమనే ఇక్కడి నుండి తరలించాలి

- ప్రజాభిప్రాయ సేకరణలో ఏపీ ఆర్ సి ఎస్ రాష్ట్ర కార్యదర్శి కర్నకుల డిమాండ్
- ముక్తకంఠంతో అస్సాగో పరిశ్రమను వ్యతిరేకించిన బాధిత గ్రామాల ప్రజలు.







**గోకవరం పెన్ పవర్ జులై 14:**-అస్సాగో ఇథనాల్ పరిశ్రమ విస్తరణకు అనుమతులు నేపథ్యంలో గుమ్మలదొడ్డి గ్రామంలో నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణ మీటింగ్ కు ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం , ఏఐఎఫ్ టు యు, ప్రగతిశీల మహిళా సంఘం ( స్త్రీ విముక్తి), పిడిఎస్యు (విజృంభణ) ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ప్రజాసంఘాల ప్రతినిధులు హాజరై తమ అభిప్రాయాన్ని రిప్రజెంటేషన్ ద్వారా ఇవ్వడం జరిగింది. ప్రజా సంఘాల ఐక్యవేదిక తరపున ఏపీఆర్సిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నకుల వీరాంజనేయులు ప్రజల తరఫున పరిశ్రమ నిర్మాణం పై అభిప్రాయాన్ని సూటిగా చెప్పారు. అనంతరం ప్రజలు పెద్ద ఎత్తున ఉద్వేగ భరితంగా అస్సాగో వద్దు, ప్రాణాలే ముద్దు అంటూ ప్రజలు నినదించారు. అనంతరం సభను బాయ్కాట్ చేసి ఒకేసారి ప్రజలందరూ సభ వేదిక నుండి బయటకు వచ్చి పెద్ద ఎత్తున అస్సాగో పరిశ్రమకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు వీరాంజనేయులు మాట్లాడుతూ ఉన్న ఫ్యాక్టరీతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటుంటే, కొత్తగా రెండు లక్షల నుండి మూడు లక్షల లీటర్ల ఆల్కహాల్ సామర్థ్యాన్ని పెంచడానికి అనుమతులు కోరడం దారుణం అన్నారు. ఇప్పటికే గుమ్మల దొడ్డి, వెదురుపాక,అచ్చుతాపురం,బాబాజీపేట గ్రామాలలో భూగర్భ జలాలు అడుగంటిపోయి,సాగునీరు, తాగునీరు అందక ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. శబ్ద కాలుష్యం, గాలి, నేల కలుషితమైపోయి, దుర్వాసనతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారని వాపోయారు. ఉన్న పరిశ్రమతోనే ప్రజలు అనేక ఇబ్బందులు పడుతుంటే, ఇప్పుడు కొత్తగా మరో యూనిట్ను నిర్మాణం చేయడానికి ప్రయత్నించడం ఏమిటని ప్రశ్నించారు. ప్రజల పక్షాన నిలవవలసిన ప్రభుత్వాలు పోలీస్ బలంతో ప్రజలని భయాందోళనకు గురిచేసి ప్రజల తరఫున పోరాడుతున్న నాయకులను హౌస్ అరెస్టులు చేసి, ప్రజలకు సరైన సమాచారం లేకుండా కంపెనీకి దగ్గరలో ప్రజాభిప్రాయ సేకరణ మీటింగ్ పెట్టి నాంకః కార్యక్రమాన్ని నిర్వహించారన్నారు. అయినప్పటికీ సమాచారం తెలుసుకున్న ప్రజలు మీటింగ్ ప్రాంతానికి చేరుకుని ముక్తకంఠంతో అస్సాగో పరిశ్రమను వ్యతిరేకించారు. ఈ ఇథనాల్ పరిశ్రమ వలన ఆహార భద్రత దెబ్బతింటుందన్నారు. ప్రజల ఆరోగ్యం దెబ్బతీసే కాలుష్యకారక అస్సాగో పరిశ్రమను అక్కడ నుండి తరలించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజల్ని సమీకరించి ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏపీఆర్సిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి రమేష్, జిల్లా అధ్యక్షులు వల్లూరి రాజబాబు, ఏఐఎఫ్ టు యు జిల్లా ప్రధాన కార్యదర్శి కుంచె అంజిబాబు, ప్రగతిశీల మహిళా సంఘం (స్త్రీ విముక్తి) నాయకులు రెడ్డి దుర్గాదేవి, పిడిఎస్యు (విజృంభణ) రాష్ట్ర కన్వీనర్ కడితి సతీష్, ఏపీ ఆర్ సి ఎస్ జిల్లా నాయకులు కే రామలింగేశ్వరరావు, డాన్ శ్రీను, వెంకట్ తదితరులు ప్రతినిధులుగా పాల్గొన్నారు.

# ఎల్‌నినో ప్రభావాన్ని తగ్గించడంలో శాస్త్రీయ ప్రణాళిక, వాతావరణ అనుకూల సాంకేతికతలు, సకాలంలో శాస్త్రీయ సూచనలే కీలకం. ఉపకులపతి, ఉద్యాన విశ్వవిద్యాలయం.






**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. జులై 14:** డా. వై.ఎస్.ఆర్. ఉద్యాన విశ్వవిద్యాలయంలో హైబ్రిడ్ విధానంలో "ఆంధ్రప్రదేశ్‌లో ఉద్యాన పంటలపై ఎల్‌నినో ప్రభావం"పై రాష్ట్రస్థాయి కార్యశాల నిర్వహణ. వాతావరణ మార్పుల వల్ల ఎదురవుతున్న సవాళ్లను శాస్త్రీయంగా అర్థం చేసుకొని ఉద్యాన రంగానికి తగిన కార్యాచరణ ప్రణాళికలను రూపొందించడం అత్యంత అవసరమని డా. వై.ఎస్.ఆర్. ఉద్యాన విశ్వవిద్యాలయం ఉపకులపతి డా. కట్టుపల్లి ధనుంజయరావు పేర్కొన్నారు. డాక్టర్ వై.ఎస్.ఆర్. ఉద్యాన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో హైబ్రిడ్ విధానంలో నిర్వహించిన "ఆంధ్రప్రదేశ్‌లో ఉద్యాన పంటలపై ఎల్‌నినో ప్రభావం" అనే అంశంపై రాష్ట్రస్థాయి ఒకరోజు కార్యశాలను ప్రారంభించిన అనంతరం ఆయన ప్రసంగించారు.

వ్యవసాయం భారత ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక వంటిదని, ఉద్యాన రంగం రైతుల ఆదాయాన్ని పెంపొందించడంలో, పోషకాహార భద్రతను మెరుగుపరచడంలో, గ్రామీణ ఉపాధి కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తోందని ఉపకులపతి తెలిపారు. అయితే ఎల్‌నినో ప్రభావంతో నైరుతి రుతుపవనాల బలహీనత, తక్కువ వర్షపాతం, అధిక ఉష్ణోగ్రతలు, నీటి కొరత వంటి పరిస్థితులు ఉద్యాన పంటలపై తీవ్ర ప్రభావం చూపే అవకాశముందని పేర్కొన్నారు. ఈ పరిస్థితులను ఎదుర్కొనేందుకు సూక్ష్మ సేద్యం, మల్చింగ్, వర్షపు నీటి సంరక్షణ, డిజిటల్ వ్యవసాయం, కృత్రిమ మేధస్సు ఆధారిత సలహా వ్యవస్థలు, శాస్త్రీయ పంట యాజమాన్య పద్ధతులను రైతులు విస్తృతంగా అవలంబించేలా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉద్యాన శాఖ డైరెక్టర్ డా. కె. శ్రీనివాసులు మాట్లాడుతూ," ఉద్యాన పంటల్లో బహువార్షిక, ద్వివార్షిక, ఏకవార్షిక పంటలు ఉన్నాయని తెలిపారు. బహువార్షిక పంటలైన మామిడి, నిమ్మ, జీడిమామిడి, పామాయిల్, ద్వివార్షిక పంటలైన అరటి, బొప్పాయి, అలాగే ఏకవార్షిక పంటలైన ఉల్లి, మిరప తదితర పంటలపై ఎల్‌నినో ప్రభావం భిన్నంగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ పంటలను సంరక్షించేందుకు పంటల వారీగా శాస్త్రీయ యాజమాన్య సూచనలు, సలహాలను రూపొందించి ఉద్యాన శాఖకు అందించాలని" డా. వై.ఎస్.ఆర్. ఉద్యాన విశ్వవిద్యాలయాన్ని కోరారు. దీనిపై స్పందించిన ఉపకులపతి డా. కట్టుపల్లి ధనుంజయరావు వెంటనే పంటల వారీగా సీనియర్ శాస్త్రవేత్తలను గుర్తించి, కార్యశాల జరుగుతున్న సమయంలోనే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వారితో చర్చించి, ఎల్‌నినో ప్రభావాన్ని తగ్గించే శాస్త్రీయ యాజమాన్య పద్ధతులు, ముందస్తు జాగ్రత్తలు, నివారణ చర్యలపై సమగ్ర సూచనలు రూపొందించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఆయా శాస్త్రవేత్తల సూచనలు, సలహాలను క్రోడీకరించి రాష్ట్ర ఉద్యాన శాఖకు అందజేసి, ఉద్యాన శాఖ ద్వారా రాష్ట్రంలోని రైతులకు విస్తృతంగా చేరవేయాలని సూచించారు. తద్వారా ఎల్‌నినో ప్రభావంతో సంభవించే పంట నష్టాలను గణనీయంగా తగ్గించవచ్చని ఆయన తెలిపారు. ఈ కార్యశాలలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మాజీ ఎక్స్-అఫీషియో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి. రాజశేఖర్, ఐ.ఏ.ఎస్. మరియు వ్యవసాయ శాఖ డైరెక్టర్ డా. మనజీర్ జీలానీ సమూన్, ఐ.ఏ.ఎస్. వారి సందేశాలను కూడా వినిపించారు.

కార్యశాలలో ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి డా. పి.వి. సత్యనారాయణ,
శ్రీ వెంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయం ఉపకులపతి డా. జె.వి. రమణ, ఐసీఏఆర్- సీనియర్ శాస్త్రవేత్త డా. కె.వి. రావు, ఐసీఏఆర్- అటారి డైరెక్టర్ డా. షేక్ ఎన్. మీరా , ఐసీఏఆర్- ఐఐఓపీఆర్ డైరెక్టర్ డా. కె. సురేష్ ప్రత్యేక ప్రసంగాలు చేశారు.

డా. కె.వి. రావు మాట్లాడుతూ రాయలసీమను ఉద్యాన హబ్‌గా అభివృద్ధి చేస్తున్న నేపథ్యంలో ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక కార్యాచరణ అవసరమని తెలిపారు. రాయలసీమలో సుమారు 300 మండలాల్లో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదవుతోందని, నీటి సంరక్షణ, సూక్ష్మ సేద్యం, వాతావరణ అనుకూల సాగు పద్ధతులను రైతులు అనుసరించాలని సూచించారు.

డా. పి.వి. సత్యనారాయణ వరి సాగుకు బదులుగా తక్కువ నీరు అవసరమయ్యే పప్పుధాన్యాలు, చిరుధాన్యాలు వంటి ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు. సమర్థవంతమైన నీటి యాజమాన్యం, పంటల వైవిధ్యీకరణ ద్వారా ఉత్పత్తి ప్రమాదాలను తగ్గించి స్థిరమైన వ్యవసాయాన్ని సాధించవచ్చన్నారు.

డా. జె.వి. రమణ మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావం పంటలకే కాకుండా పాడి పశువులు, ఇతర పశుసంపద ఆరోగ్యంపై కూడా ప్రభావం చూపుతుందని తెలిపారు. అధిక ఉష్ణోగ్రతలు, నీటి కొరత సమయంలో పశువులకు తగిన తాగునీరు, పచ్చిమేత, నీడ మరియు సకాలంలో పశువైద్య సేవలు అందించాలని రైతులకు సూచించారు. సాంకేతిక సమావేశాల్లో మామిడి, అరటి, జీడిమామిడి, నిమ్మ, మిరప, కూరగాయలు, పుష్ప పంటలపై ఎల్‌నినో ప్రభావం, సమగ్ర పోషక యాజమాన్యం, సమగ్ర చీడపీడల యాజమాన్యం, సూక్ష్మ సేద్యం, వర్షపు నీటి సంరక్షణ, డిజిటల్ వ్యవసాయం, కృత్రిమ మేధస్సు ఆధారిత నిర్ణయ మద్దతు వ్యవస్థలపై శాస్త్రవేత్తలు సమగ్రంగా వివరించారు. మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా సాగు విధానాలను మార్చుకోవడం ద్వారానే ఉద్యాన రంగంలో స్థిరమైన అభివృద్ధి సాధ్యమని వారు పేర్కొన్నారు.

ఈ సందర్భంగా డా. వై.ఎస్.ఆర్. ఉద్యాన విశ్వవిద్యాలయం రూపొందించిన "ఎల్‌నినో పరిస్థితుల్లో ప్రధాన ఉద్యాన పంటల శాస్త్రీయ యాజమాన్యం" పై తెలుగులో ప్రత్యేక సాంకేతిక కరపత్రాలను ఉపకులపతి డా. కట్టుపల్లి ధనుంజయరావు గారు ఆవిష్కరించారు. ఈ కరపత్రాల్లో వాతావరణ అనుకూల సాగు పద్ధతులు, నీటి సమర్థ వినియోగం, సమగ్ర పోషక యాజమాన్యం, సమగ్ర చీడపీడల యాజమాన్యం, ఇతర శాస్త్రీయ సూచనలను పంటల వారీగా పొందుపరిచారు. ఇవి రైతులకు విలువైన విస్తరణ సాహిత్యంగా ఉపయోగపడతాయని, ఎల్‌నినో ప్రభావాన్ని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు దోహదపడతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

అదేవిధంగా రైతులందరూ తప్పనిసరిగా పంట బీమా చేయించుకునేలా ఉద్యాన శాఖతో సమన్వయం చేసి విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఉపకులపతి సూచించారు. కార్యశాలకు హాజరైన రైతులతో కూడా పంట బీమా ప్రాముఖ్యత, ప్రయోజనాలపై ప్రత్యేకంగా చర్చించి, ప్రకృతి వైపరీత్యాల వల్ల కలిగే నష్టాల నుంచి రక్షణ పొందేందుకు పంట బీమా ఒక సమర్థవంతమైన సాధనమని వివరించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధికారులు డా. బి. ప్రసన్న కుమార్, డా. ఎం. మాధవి, డా.ఎస్. సూర్యకుమారి, డా. ఎస్.ఎస్. విజయపద్మ , డా. సి. మధుమతి మరియు వివిధ ఉద్యాన కళాశాలల అసోసియేట్ డీన్లు, శాస్త్రవేత్తలు, అధ్యాపకులు, పరిశోధన విద్యార్థులు, విస్తరణ అధికారులు, వివిధ జిల్లాల ఉద్యాన శాఖ అధికారులు, పశుసంవర్ధక శాఖ అధికారులు, ఐసీఏఆర్ సంస్థల ప్రతినిధులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విశ్వవిద్యాలయ విస్తరణ విద్యా సంచాలకులు డా.సీఎహ్ . రూత్, సమన్వయం చేయగా, డా. ఈ. కరుణశ్రీ, వందన సమర్పణ చేశారు.

# సామాజిక భద్రతపై డొంకరాయి పోలీసుల ప్రత్యేక అవగాహన





**చింతూరు, పెన్ పవర్, జూలై 14:** డొంకరాయి పోలీస్ స్టేషన్ పరిధిలోని సింధువాడ గ్రామంలో మహిళల భద్రత, సైబర్ నేరాల నివారణ, రోడ్డు భద్రత, బాల్య వివాహాల నిర్మూలన, మాదకద్రవ్యాల వినియోగం నివారణపై డొంకరాయి పోలీసులు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉమెన్ పోలీస్ సీఐ కన్నప్ప రాజు, డొంకరాయి ఎస్సై చరణ్ నాయక్, మహిళా పోలీసు సిబ్బంది, ఏఎన్ఎం సిబ్బంది పాల్గొని గ్రామస్థులకు పలు కీలక అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మహిళలపై జరిగే వేధింపులు, సైబర్ నేరాలు, బాల్య వివాహాల వల్ల కలిగే చట్టపరమైన మరియు సామాజిక సమస్యలు, మాదకద్రవ్యాల దుష్పరిణామాల గురించి వివరించారు. ముఖ్యంగా గంజాయి అక్రమ రవాణా, వినియోగాన్ని అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం సైబర్ మోసాలు రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అపరిచితుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, సందేశాల్లోని లింకులు తెరవకూడదని, ఓటీపీలు, బ్యాంకు ఖాతా వివరాలు, ఏటీఎం పిన్ వంటి వ్యక్తిగత సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకోవద్దని హెచ్చరించారు. సైబర్ మోసానికి గురైన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌లో లేదా సైబర్ హెల్ప్‌లైన్ ద్వారా ఫిర్యాదు చేయాలని సూచించారు. అలాగే రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, వాహనాలు నడిపేటప్పుడు మద్యం సేవించి డ్రైవింగ్ చేయరాదని తెలిపారు. సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పోలీసులతో కలిసి పనిచేయాలని కోరారు.

# అస్సాగో తో ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడొద్దు: బీఎస్పీ నేత జుత్తుక నాగేశ్వరరావు



**గోకవరం పెన్ పవర్ జూలై 14:** -మండలం గుమ్మల దొడ్డి గ్రామంలో అస్సాగో ఇథనాల్ పరిశ్రమ విస్తరణపై నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణ సభ ప్రజల ఆగ్రహంతో ఉత్కంఠభరితంగా మారింది. బాధిత గ్రామాల ప్రజలు, ప్రజాసంఘాల ప్రతినిధులు ముక్తకంఠంతో పరిశ్రమ విస్తరణను వ్యతిరేకిస్తూ "అస్సాగో వద్దు... ప్రాణాలే ముద్దు" అంటూ నినాదాలతో సభను హోరెత్తించారు. అనంతరం సభను బహిష్కరించి భారీ ర్యాలీగా నిరసన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై జగ్గంపేట నియోజకవర్గ బహుజన్ సమాజ్ పార్టీ ఇన్‌చార్జ్ జుత్తుక నాగేశ్వర రావు జగ్గంపేటలోని పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించి ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఇప్పటికే అస్సాగో పరిశ్రమ కారణంగా గుమ్మలదొడ్డి, వెదురుపాక, అచ్చుతాపురం, బాబాజీపేట గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. భూగర్భ జలాలు అడుగంటిపోయి తాగునీరు, సాగునీటి సమస్యలు తీవ్రరూపం దాల్చాయని, గాలి, నేల, శబ్ద కాలుష్యంతో పాటు భరించలేని దుర్వాసన కారణంగా ప్రజలు అనారోగ్య సమస్యలతో సతమతమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో రోజుకు రెండు నుంచి మూడు లక్షల లీటర్ల ఆల్కహాల్ ఉత్పత్తి సామర్థ్యంతో మరో యూనిట్ ఏర్పాటు చేయాలని ప్రయత్నించడం ప్రజల జీవితాలతో చెలగాటమని మండిపడ్డారు. ప్రజల కోసం పోరాడుతున్న నాయకులను హౌస్ అరెస్ట్ చేసి, పోలీసు బలగాలతో భయాందోళన సృష్టించారని విమర్శించారు. అయినప్పటికీ ప్రజలు స్వచ్ఛందంగా పెద్ద ఎత్తున తరలివచ్చి పరిశ్రమను ఏకగ్రీవంగా వ్యతిరేకించడం ప్రభుత్వానికి చెంపపెట్టులాంటి సమాధానమని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యం, పర్యావరణం, భవిష్యత్ తరాల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని అస్సాగో పరిశ్రమను గుమ్మలదొడ్డి ప్రాంతం నుంచి పూర్తిగా తరలించాలని, లేకుంటే బాధిత గ్రామాల ప్రజలతో కలిసి బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఉధృత ప్రజా ఉద్యమం చేపడతామని జుత్తుక నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# విద్యార్థుల,రక్షణ,భద్రతపై,అవగాహన సదస్సు






- **వి.ఆర్.పురం ఎస్.ఐ.సాదిక్,పోలీసు సిబ్బంది.**
- **రేఖపల్లి కేజీబీవీ పాఠశాల ఉపాధ్యాయులు**
- **జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్,ఎస్.కె.నాగుల్ మీరా**

**వి.ఆర్.పురం పెన్.పవర్.జూలై.14**
మండలంలోని,రేఖపల్లి కె.జీ.బీ.వి.పాఠశాలో చదువు కుంటున్న,విద్యార్థుల,రక్షణ,భద్రతపై,మంగళవారం వి.ఆర్.పురం ఎస్.ఐ.సాదిక్,ఆధ్వర్యంలో విద్యార్థి నులకుశక్తి,యాప్,వినియోగం,అత్యవసర హెల్ప్ లైన్,సేవలపై,అవగాహనసదస్సు,నిర్వహించడం జరిగింది.విద్యార్థుల,రక్షణ,భద్రత,కార్యక్రమంలో వి. ఆర్.పురం ఎస్.ఐ.సాదిక్ మాట్లాడుతూ మహిళలకు, విద్యార్థులకు,సమస్యలు,అత్యవసర,పరిస్థితులు, ఎప్పుడైన,ఎక్కడైనా,ఎదురైనప్పుడు ఎవరికీ భయపడకుండా,వెంటనే112,181,1930,1098 హెల్ప్ లైన్,నంబర్లను సంప్రదించాలని,సూచించారు.శక్తి యాప్,ద్వారా పోలీసులకు,తక్షణమే సమాచారం అందించి,సహాయం పొందవచ్చని,తెలిపారు.గృహ హింస,లైంగిక వేధింపులు,సైబర్,నేరాలు,మోసాలు వంటిసంఘటనలుపై,వెంటనే ఫిర్యాదుచేయాలని, కోరారు.అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్,ఎస్.కె.నాగుల్ మీరా మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు,మంచి లక్ష్యంతో,విద్యార్థులకు కల్పి స్తున్న,విద్య అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని,ఉన్నతమైనశిఖరాలకు,విద్యార్థులు,చేరుకోవాలని కోరారు.రేఖపల్లి ప్రభుత్వ వైద్యశాల,డాక్టర్,నీలుఫర్, మాట్లాడుతూ ఆరోగ్యపరిరక్షణ,వ్యక్తిగత,పరిశుభ్రత, పోషకాహారం ఆరోగ్య,జాగ్ర త్తలపై,విద్యార్థులకు అవ గాహన కల్పించారు.ఈ కార్య క్రమంలో కేజీబీవీ ఉపా ధ్యాయులు,విద్యార్థినులు,పోలీసు సిబ్బంది.తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాభిప్రాయ సేకరణ పేరుతో అక్రమ అరెస్టులా...???




**అధికారులను నిలదీసిన పి సి సి ఎస్ సి భాగం అధ్యక్షుడు కొండ శ్రీను**

**గోకవరం పెన్ పవర్ జులై 14:--** ప్రజా అభిప్రా ప్రజాభిప్రాయ సేకరణ పేరుతో అధికారులు నిర్వర్తించాల్సిన బాధ్యతను ప్రజల సంక్షేమం కోసం ఆరోగ్యం కోసం పరితపించే నాయకులను ఈ నియోజకవర్గ పరిధిలో ఉన్న నాయకులను సభా ప్రాంగణానికి రాకుండా హౌస్ అరెస్టు చేయడంపై (గృహనిర్బంధం) ఏ చట్ట పరిధిలో అరెస్ట్ చేశారు అంటూ అధికారులను నిలదీశారు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ డిపార్ట్మెంట్ కన్వీనర్ కొండా శ్రీను. గోకవరం మండలం గుమ్మలదొడ్డి గ్రామంలో నిర్మించిన అస్సాగో పరిశ్రమ ద్వారా ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని ఇప్పటికే అనేక సమస్యలతో అనారోగ్యాల భారినపడి బాధపడుతున్న ప్రజలను పట్టించుకోకుండా అదనంగా మరో లక్ష లీటర్ల సామర్థ్యాన్ని పెంచడానికి అనుమతులు కోరుతూ ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టడం ఏంటని సభావేదిక వద్ద మాట్లాడుతూ అధికారులను నిలదీశారు. అనుమతులు తీసుకున్నది ఒకటే ఇక్కడ జరుగు తున్నది ఒకటి అని ఇక్కడ ప్రజలు ఎన్ని ఇబ్బందులు పడుతున్నారో తెలియడం లేదా అంటూ గలమెత్తి మాట్లాడారు. ప్రజాభిప్రాయ సేకరణ అంటే బాధ్యత గల అధికారులు బాధిత గ్రామాలలో గ్రామసభలు నిర్వహించి టామ్ టామ్ వేయించి జన సమీకరణ చేయించాల్సిన బాధ్యత ఉందని అలాంటి అధికారులు మాకెందుకు అన్నట్టుగా మౌనంగా ఊరుకుని ఏదో నామమాత్రంగా ఈ సేకరణ చేపట్టడం ఒక బాధ్యతగల అధికారులకు తగదని ఆయన అన్నారు. అంతేకాకుండా జగ్గంపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మరోతి శివ గణేష్ సామాజిక వేత్త ఎమ్మెల్యే కాంటెస్టింగ్ స్వతంత్ర అభ్యర్థి ఉత్తమ సర్పంచ్ అవార్డు గ్రహీత పాఠంశెట్టి సూర్యచంద్రులను గృహనిర్బంధం చేయడం ప్రజల గొంతుకు నొక్కడ మేనని ఇది రాజ్యాంగానికి విరుద్ధమని ఇలాంటి ప్రజాభిప్రాయ సేకరణ పెట్టే కన్నా పరిశ్రమను మూయడమే మంచిదని ఎట్టి పరిస్థితుల్లోనూ మా పోరాటం ఆగదని పరిశ్రమ మూతపడేంతవరకు పోరాడుతూనే ఉంటామని హెచ్చరిస్తూ ప్రజాభిప్రాయ సేకరణ కొరకు వచ్చిన అధికారులకు పలు డిమాండ్ల తో కూడిన వినతి పత్రం అందజేశారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District, Andhrapradesh -533003 Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com

# కార్మికుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యం






* మంత్రి వాసంశెట్టిసుభాష్
* ఈఎస్ఐ ఆసుపత్రి 100 పడకల నూతన భవన ప్రారంభం

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, జులై 14:** నగరంలో ఈఎస్ఐ ఆసుపత్రిని 50 పడకల నుంచి 100 పడకల అత్యాధునిక ఆసుపత్రిగా అభివృద్ధి చేయడం కార్మికులకు ఉపయోగపడే ముందడుగని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. మంగళవారం ఆసుపత్రిలోని వివిధ విభాగాలను అధికారులతో కలిసి ఆయన ప్రారంభించారు.తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్ సనత్‌నగర్ ఈఎస్ఐ హాస్పిటల్ నూతన ఓపీడీ బ్లాక్‌ను కేంద్ర కార్మిక, ఉపాధి, యువజన వ్యవహారాలు క్రీడల శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయ మంగళవారం ప్రారంభించారు. అనంతరం అదే వేదిక నుంచి దేశవ్యాప్తంగా నిర్మించిన ఆరు ఈఎస్ఐ భవనాలలో భాగంగా రాజమహేంద్రవరం ఇ ఎస్ ఐ భవనాన్ని కూడా ఆయన వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ, నూతన ఆసుపత్రి ద్వారా రాజమహేంద్రవరం, పరిసర ప్రాంతాల కార్మికులు, వారి కుటుంబ సభ్యులకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. రాజమ హేంద్రవరంలో సుమారు రూ.75 కోట్ల వ్యయంతో నిర్మించిన 100 పడకల ఈఎస్ఐ ఆసుపత్రి నూతన భవనాన్ని నిర్మించినట్లు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కార్మికుల ఆరోగ్యం, భద్రత, సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నారని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల సంక్షేమం కోసం అనేక సంస్కరణలు అమలు చేస్తున్నాయన్నారు. పరిశ్రమల్లో ప్రమాదాలు జరగకుండా యాజమాన్యాలు అన్ని రకాల భద్రతా చర్యలు చేపట్టేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని చెప్పారు. నూతన కార్మిక చట్టాల అమలుతో ఆసుపత్రికి వచ్చే రోగుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నందున అవసరమైన మేరకు వైద్యుల సంఖ్యను పెంచేందుకు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.అనంతరం కేంద్ర మంత్రి మన్సుఖ్ మాండవీయ వర్చువల్‌గా మాట్లాడుతూ, వికసిత్ భారత్ లక్ష్య సాధనలో కార్మికులు, యువత కీలక శక్తులని పేర్కొన్నారు. దేశ నిర్మాణంలో కార్మికుల పాత్ర అమూల్యమని, వారి సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈఎస్ఐ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన వైద్య సదుపాయాల ద్వారా దేశవ్యాప్తంగా 50 లక్షలకు పైగా కార్మికులు, వారి కుటుంబ సభ్యులు ప్రయోజనం పొందనున్నారని తెలిపారు.

సామాజిక భద్రత, మెరుగైన ఉపాధి అవకాశాలు, నాణ్యమైన వైద్య సేవలు అందించడం కేంద్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. .

ఈఎస్ఐసీ జోనల్ మెడికల్ కమిషనర్ డాక్టర్ అషిత్ ముల్లిక్ మాట్లాడుతూ, సుమారు రూ.70 కోట్ల వ్యయంతో 13,376 చదరపు మీటర్ల విస్తీర్ణంలో గ్రౌండ్‌తో పాటు రెండు అంతస్తుల్లో ఆసుపత్రి భవనాన్ని నిర్మించినట్లు తెలిపారు. 26 ప్రత్యేక ఔట్‌పేషెంట్ విభాగాలు, మూడు ఆధునిక మాడ్యులర్ ఆపరేషన్ థియేటర్లు, అత్యవసర ఆపరేషన్ థియేటర్, సమగ్ర ఐసీయూ, శస్త్రచికిత్సల ముందు, అనంతర వార్డులతో కూడిన అత్యాధునిక వైద్య సదుపాయాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు.

అనారోగ్యంతో మృతి చెందిన కార్మికుల కుటుంబ సభ్యులకు మంజూరైన నెలవారీ పెన్షన్ పత్రాలను మంత్రి సుభాష్ అందజేసారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీస్ డైరెక్టర్ వి. ఆంజనేయులు, ఈఎస్ఐసీ రీజనల్ డైరెక్టర్ ఎం. రామారావు, నర్సింగ్ సూపరింటెండెంట్ డాక్టర్ కోటేశ్వరరావు, ఈఎస్ఐసీ జాయింట్ డైరెక్టర్ ప్రణవ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.






# ఏలేశ్వరం పట్టణంలో ఇష్టారాజ్యంగా గోవధలు.







* బహిరంగ కబేలాలపై అధికారుల చర్యలకు మోకాలడ్డుతున్న నాయకులు.
* కప్పల చెరువు చెంతనే గోవధలు. పల్లెలు, పట్టణాలకు గో మాంసాల సరఫరా.

**ఏలేశ్వరం, పెన్ పవర్, జూలై 14 :** ఏలేశ్వరం పట్టణంలో ఇష్టారాజ్యంగా గోవధలు జరుగుతుండడం పట్ల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలో సుందరమైన పార్క్ నిర్మాణానికి కప్పల చెరువును గుర్తించడం, ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ పార్కు నిర్మాణానికి ఇటీవల శంకుస్థాపన చేయడం జరిగింది. కానీ ప్రస్తుత పరిస్థితుల్లో పార్కు చుట్టూ గోవధలు జరుగుతున్నాయి. పార్కు చుట్టూ గో రక్తం పారుతుంది. ఇది చాలదన్నట్లు ఎస్సీ వార్డులో గో మాంస విక్రయాలు జరుగుతున్నాయి అనే ఆరోపణ ఉంది. కప్పల చెరువుపార్కు చుట్టూ జరుగుతున్న బహిరంగ గోవధలను నిషేధించాలని గత వారం రోజులుగా ప్రజలు విన్నవించుకుంటున్నారు. వచ్చిన ఫిర్యాదుల మేరకు అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన చేసి గోవులను వధిస్తున్న వారిని పట్టుకునే ప్రయత్నాలు చేశారు. అధికారులు వస్తున్నారని ముందుగానే తెలుసుకొన్న గోవధల నిర్వాహకుడు పారిపోవడం సర్వసాధారణమైంది. అయితే ఒక వ్యక్తి 112 నంబర్ కు ఫిర్యాదు చేయగా స్థానిక పోలీస్ అధికారులు క్షేత్రస్థాయి పరిశీలనకు మంగళవారం వెళ్ళడంతో గోవధల నిర్వహకుడు పలాయనం చిత్తగించాడు. దీంతో అక్కడే గోవధ చేసిన వ్యక్తులను అదుపులోకి తీసుకొని స్థానిక పోలీస్ స్టేషన్కు తరలించారు. ఇది ఇలా ఉండగా సంవత్సరాల తరబడి నందివీధి ప్రక్కనే గల మందుల కాలనీ చెంతనే కప్పల చెరువు ఉంది. చెరువుకు ఆవల ఒడ్డున క్రిస్టియన్ ల స్మశాన వాటిక ఉంది. ఇప్పటివరకు స్మశాన వాటికలో క్రిస్టియన్ల సమాధుల మధ్యలో బహిరంగంగా రాత్రి వేళల్లో గోవులను వధిస్తున్నారు. గో మాంసాల విక్రయాలకు ఇప్పుడు డిమాండ్ పెరగడంతో కప్పల చెరువు యివతల ఒడ్డున జనావాసాల మధ్య వీధిలో గోవులను వధిస్తున్నారు. దీంతో ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తం మౌవుతుంది. అసలు విషయానికి వస్తే విశ్వహిందూ పరిషత్ గో సంరక్షణ సభ్యులు, కబేళాలకు తరలిస్తున్న గోవుల రవాణాను అడ్డుకోవడం, వాటిని రాజవొమ్మంగి మండలంలో గల మాలయపాకల సమీపంలో నిర్వహిస్తున్న గో సంరక్షణ కేంద్రానికి అప్పగిస్తున్నారు. ఈ గోవులను నిరుపేద గిరిజనులు పెంచుకునేందుకు అప్పగిస్తున్నారు. ఇది ఇలా ఉండగా గోవులను పెంచుతానని గిరిజనులు నమ్మబలికి తక్కువ రేటుకు కొని ఏలేశ్వరం పట్టణానికి చెందిన గో మాంసాల విక్రయ దారుడు ఏలేశ్వరానికి తరలిస్తున్నారు. అయితే గోవులను పట్టణంలో విచ్చలవిడిగా వదిలేస్తున్నాడు. తనకు అవసరం వచ్చినప్పుడు గోవులను కప్పలచెరువు వద్దకు తీసుకువెళ్ళి వీధిలోనే బహిరంగంగా వధిస్తున్నాడు. అక్రమార్జనకు అలవాటు పడ్డ వ్యక్తి తను తప్ప వేరొకరు ఎవరూ గోమాంస వ్యాపారం చేయరాదని, అట్లా చేస్తే ఊరుకునేది లేదని దాడులకు పాల్పడుతున్నాడు. గోమాంసానికి డిమాండ్ పెరగడంతో కాకినాడ, రాజమండ్రి వంటి పట్టణాలకే కాకుండా పల్లెలకు సైతం ఇతడే వ్యాపారాన్ని విస్తరించాడు. ఒకవేళ ఎవరైనా ఫిర్యాదు చేసిన, క్షేత్ర స్థాయి పరిశీలనకు వెళ్ళిన అధికారుల చర్యలను వెంటనే ఒక్క ఫోన్ కాల్తో నాయకులు మోకాళ్ళడ్డు తున్నారు. ఈ సమస్య జఠిలం కాకముందే సంబంధిత జిల్లా ఉన్నతాధికారులు బహిరంగ గోవధలను నివారించి, అక్రమంగా బహిరంగ గోవధలను నిర్వహిస్తున్న వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆ ప్రాంతవాసులు, విశ్వహిందూ పరిషత్ గో రక్షణ సమితి సభ్యులు కోరుతున్నారు. అలాగే కప్పలచెరువును సుందరమైన పార్క్ గా తీర్చిదిద్దాలనే ఎమ్మెల్యే సత్య ప్రభ సంకల్పాన్ని నెరవేర్చేందుకు త్వరితగతిన చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.





# కాజులూరు మండలంలో ఎస్ఐఆర్ ప్రక్రియ నూరు శాతం పూర్తి

* ఆన్‌లైన్ నమోదు విజయవంతం
* తాహసిల్దార్ జి.ఆర్ .ఠాగూర్

**కాజులూరు, పెన్ పవర్, జూలై 14:**కాజులూరు మండలంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను నూరు శాతం ఆన్‌లైన్‌లో పూర్తి చేసినట్లు తాహసిల్దార్ జి. రవీంద్రనాథ్ ఠాగూర్ తెలిపారు.మంగళవారం తాహసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మండల పరిధిలోని 26 గ్రామాలకు సంబంధించిన ఎస్ఐఆర్ నమోదు ప్రక్రియను పూర్తిస్థాయిలో ఆన్‌లైన్‌లో నమోదు చేసినట్లు వెల్లడించారు. ఆన్‌లైన్‌లో నమోదు చేసిన ఓటర్ల వివరాలకు సంబంధించిన దరఖాస్తు ఫారాలు, ఆధార్ కార్డుల ప్రతులు, ఇతర అవసరమైన ధ్రువపత్రాలను కేటగిరీల వారీగా వేరు చేసి తహసిల్దార్ కార్యాలయానికి సమర్పించాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. అలాగే మరణించిన ఓటర్ల వివరాలు, గ్రామాంతరం వెళ్లిన వారి వివరాలు, ప్రస్తుతం గ్రామాల్లో నివసిస్తూ ఓటు హక్కుకు అర్హులైన వారి వివరాలను విడివిడిగా గుర్తించి సంబంధిత రికార్డులతో కార్యాలయానికి అందజేయాలని సూచించారు.

ఓటరు జాబితా పూర్తిస్థాయిలో పారదర్శకంగా,ఖచ్చితత్వంతో రూపొందించేలా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని తాహసిల్దార్ జి.రవీంద్రనాథ్ ఠాగూర్ ఆదేశించారు.



## ఏడువారాల వెంకన్న సన్నిధికి పోటెత్తుతున్న భక్తజనం

* స్వామివారి నిత్య అన్నదానానికి భక్తులు విరాళం





**ఆత్రేయపురం పెన్ పవర్ జూలై 14:**ఏడువారాల శ్రీ వేంకటేశ్వర స్వామివారి దర్శనానికి రోజురోజుకూ భక్తుల రద్దీ పెరుగుతోంది. తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా వేలాదిమంది భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకుంటున్నారు. ఏడువారాల వ్రతాన్ని పూర్తి చేసుకున్న భక్తులు ఆలయ సన్నిధిలో నిర్వహించే అష్టోత్తర శతనామార్చన, నిత్య కల్యాణోత్సవం వంటి సేవల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరిస్తున్నారు.

భక్తుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో ఆలయంలో నిర్వహిస్తున్న నిత్య అన్నదాన కార్యక్రమానికి విశేష ఆదరణ లభిస్తోంది. భక్తులు తమ మొక్కులు తీర్చుకున్న అనంతరం అన్నదాన పథకానికి స్వచ్ఛందంగా విరాళాలు సమర్పిస్తూ సేవాభావాన్ని చాటుతున్నారు. అమలాపురానికి చెందిన సిరిగినీడి వెంకన్న నాయుడు, ఈశ్వరమ్మ దంపతులు తమ కుటుంబ సభ్యులతో కలిసి రూ.1,01,116 లను నిత్య అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి విరాళంగా అందజేశారు.

విరాళం సమర్పించిన దంపతులను ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణతో ఆశీర్వదించగా, ఆలయ ఉప కమిషనర్ నల్ల సూర్యచక్రధరరావు స్వామివారి చిత్రపటాన్ని అందజేసి ఘనంగా సత్కరించారు.భక్తుల విశ్వాసం, సేవా దృక్పథం, ఆలయంలో పారదర్శకంగా కొనసాగుతున్న ధార్మిక కార్యక్రమాలే నిత్య అన్నదాన పథకానికి విస్తృత ఆదరణ లభించడానికి ప్రధాన కారణమని ఆలయ వర్గాలు పేర్కొంటున్నాయి.

## అభివృద్ధిని చూసి ఓర్వలేకే చిర్ల విమర్శలు: టీడీపీ



**రావులపాలెం పెన్ పవర్ జూలై 14:**కొత్తపేట నియోజకవర్గ అభివృద్ధిని చూసి ఓర్వలేకే మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి అసత్య ఆరోపణలు చేస్తున్నారని టీడీపీ నాయకులు మండిపడ్డారు. ప్రజల దృష్టిని అసలు సమస్యల నుంచి మళ్లించేందుకు వ్యక్తిగత విమర్శలు, అవాస్తవ ప్రచారాలను ఆశ్రయించడం ఆయన రాజకీయ దివాలాకోరుతనానికి నిదర్శనమని విమర్శించారు.

కొత్తపేట నియోజకవర్గంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు, ఉపాధి అవకాశాల కల్పన కోసం ఎమ్మెల్యే బండారు సత్యానందరావు నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజల నుంచి వస్తున్న ఆదరణను జీర్ణించుకోలేకే చిర్ల జగ్గిరెడ్డి విమర్శలకు దిగుతున్నారని ఆరోపించారు.మూడుసార్లు ఎమ్మెల్యేగా పనిచేసే అవకాశం వచ్చినప్పటికీ నియోజకవర్గానికి ప్రత్యేక గుర్తింపు తీసుకురావడంలో చిర్ల జగ్గిరెడ్డి విఫలమయ్యారని అన్నారు. ఇప్పుడు అభివృద్ధిపై మాట్లాడకుండా వ్యక్తిగత దూషణలకు దిగడం ప్రజాస్వామ్య సంస్కృతికి విరుద్ధమని పేర్కొన్నారు.

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం ఆయన రాజకీయ సంస్కారాన్ని ప్రతిబింబిస్తోందని టీడీపీ నాయకులు విమర్శించారు. ప్రజలు ఇప్పటికే ఆయన వైఖరిని గుర్తించి గత ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పారని, అయినా తీరు మార్చుకోకుండా అదే విధమైన వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమని అన్నారు.

ఇకనైనా నిరాధార ఆరోపణలు, వ్యక్తిగత విమర్శలను పక్కనపెట్టి ప్రజా సమస్యలపై నిర్మాణాత్మక రాజకీయాలు చేయాలని చిర్ల జగ్గిరెడ్డికి సూచించారు

# ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్ తర్వాత టీమిండియా కోచ్‌ల్లో ఒకరు రాజీనామా?

## టెన్ దూస్కాటే రాజీనామాకు సిద్ధమైనట్లు కథనం

## బీసీసీఐకి నిర్ణయం తెలిపినట్లు సమాచారం

## ఇంగ్లండ్ సిరీస్ తర్వాత తప్పుకొనే అవకాశం

## వ్యక్తిగత కారణాలతోనే నిర్ణయమని సమాచారం

## కుటుంబంతో ఎక్కువ సమయం గడపాలని భావన



**హైదరాబాద్ పెన్ పవర్:** భారత క్రికెట్ జట్టు సహాయ కోచ్ ర్యాన్ టెన్ దస్కాటే తన పదవికి రాజీనామా చేయాలని నిర్ణయించుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇంగ్లండ్‌తో జరుగుతున్న వన్డే సిరీస్ ముగిసిన తర్వాత బాధ్యతల నుంచి తప్పుకోవాలనే తన నిర్ణయాన్ని ఇప్పటికే బీసీసీఐకి తెలియజేసినట్లు క్రిక్‌బజ్ కథనం వెల్లడించింది. బీసీసీఐతో పాటు ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ అంగీకరిస్తే, ఇంగ్లండ్‌తో చివరి వన్డే అతడికి భారత జట్టుతో ఆఖరు మ్యాచ్ కానుంది.

టెన్ దస్కాటే నిర్ణయానికి అసంతృప్తి కారణం కాదని క్రిక్‌బజ్ కథనం పేర్కొంది. వ్యక్తిగత కారణాలతో పాటు కుటుంబానికి ఎక్కువ సమయం కేటాయించాలనే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. లండన్‌లో నివసిస్తున్న తన కుటుంబంతో ఎక్కువ సమయం గడపడంతో పాటు తక్కువ ప్రయాణాలు ఉండే బాధ్యతలను స్వీకరించాలని అతడు భావిస్తున్నట్లు వెల్లడించింది.రెండేళ్ల క్రితం భారత జట్టు సహాయ కోచ్‌గా టెన్ దస్కాటే బాధ్యతలు చేపట్టాడు. అతడి తొలి ఒప్పందం కూడా ఇటీవలే ముగిసినట్లు సమాచారం. గౌతమ్ గంభీర్ సిఫార్సుతోనే అతడు కోచింగ్ బృందంలో చేరగా, రాజీనామాను ఆమోదించాలా వద్దా అనే విషయంలో గంభీర్‌కు కూడా అభిప్రాయం చెప్పే అవకాశం ఉందని కథనం పేర్కొంది.

అయితే అతడి రాజీనామాను అడ్డుకునే అవకాశం చాలా తక్కువగా ఉందని తెలిపింది.మరోవైపు, భారత మాజీ చీఫ్ సెలెక్టర్ ఎంఎస్‌కే ప్రసాద్ మాట్లాడుతూ.. ఇంగ్లండ్, ఐర్లాండ్‌తో టీ20 సిరీస్‌ల్లో గంభీర్‌కు పూర్తి స్థాయి జట్టు అందుబాటులో లేదన్నాడు. హార్దిక్ పాండ్యా, జస్‌ప్రీత్ బుమ్రా లేకపోవడం ప్రభావం చూపిందని చెప్పాడు. రెండు సిరీస్‌ల్లో ఓడిపోయినంత మాత్రాన గంభీర్‌ను విమర్శించడం తొందరపాటు అవుతుందని వ్యాఖ్యానించాడు.

# ఎడ్జ్‌బాస్టన్ లో భారత బౌలర్ల జోరు.. 258 పరుగులకే ఇంగ్లండ్ ఆలౌట్

- భారత్‌తో జరుగుతున్న తొలి వన్డేలో 258 పరుగులకు ఇంగ్లండ్ ఆలౌట్
- 76 పరుగులతో అజేయంగా నిలిచి ఒంటరి పోరాటం చేసిన జో రూట్
- 68 పరుగులతో కీలక ఇన్నింగ్స్ ఆడిన లియామ్ డాసన్
- నాలుగు వికెట్లతో ఇంగ్లండ్ పతనాన్ని శాసించిన స్పిన్నర్ అక్షర్ పటేల్
- భారత బౌలర్ల ధాటికి కుప్పకూలిన ఇంగ్లండ్ టాప్ ఆర్డర్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఇంగ్లండ్ పర్యటనలో భాగంగా బర్మింగ్‌హామ్‌లోని ఎడ్జ్‌బాస్టన్ వేదికగా జరుగుతున్న తొలి వన్డేలో భారత బౌలర్లు సత్తా చాటారు. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఆతిథ్య ఇంగ్లండ్ జట్టును 47.5 ఓవర్లలో 258 పరుగులకే ఆలౌట్ చేశారు. భారత స్పిన్నర్ అక్షర్ పటేల్ నాలుగు వికెట్లతో ఇంగ్లండ్ పతనాన్ని శాసించగా, మాజీ కెప్టెన్ జో రూట్ (76 నాటౌట్) ఒంటరి పోరాటం చేశాడు. అతనికి తోడుగా లియామ్ డాసన్ (68) అర్ధశతకంతో రాణించాడు. దీంతో టీమిండియా ముందు 259 పరుగుల లక్ష్యం నిలిచింది. ఇన్నింగ్స్ ఆరంభంలో ఇంగ్లండ్ ఓపెనర్లు బెన్ డకెట్ (43), జాకబ్ బెథెల్ (14) తొలి వికెట్‌కు 61 పరుగులు జోడించి శుభారంభం అందించారు. అయితే, ఈ దశలో భారత బౌలర్లు పుంజుకున్నారు. కేవలం 19 పరుగుల వ్యవధిలోనే ఇంగ్లండ్ 4 కీలక వికెట్లు కోల్పోయి 80/5 స్కోరుతో కష్టాల్లో పడింది. కెప్టెన్ హ్యారీ బ్రూక్ (1), జోస్ బట్లర్ (5), సామ్ కరన్ (0) సింగిల్ డిజిట్‌కే పరిమితమై పెవిలియన్‌కు క్యూ కట్టారు. ఈ క్లిష్ట పరిస్థితుల్లో క్రీజులో నిలిచిన జో రూట్, లియామ్ డాసన్‌తో కలిసి ఇన్నింగ్స్‌ను చక్కదిద్దాడు. వీరిద్దరూ ఏడో వికెట్‌కు 121 పరుగుల విలువైన భాగస్వామ్యం నెలకొల్పి జట్టుకు గౌరవప్రదమైన స్కోరు అందించడంలో కీలక పాత్ర పోషించారు. ప్రమాదకరంగా మారుతున్న ఈ జోడీని అక్షర్ పటేల్ విడదీశాడు. డాసన్ ఔటయ్యాక, ఇంగ్లండ్ ఇన్నింగ్స్ మళ్లీ తడబడింది. చివర్లో జోఫ్రా ఆర్చర్ (12) వేగంగా ఆడినా, అక్షర్ తన స్పిన్‌తో టెయిలెండర్లను చుట్టేశాడు. భారత బౌలర్లలో అక్షర్ పటేల్ 4 వికెట్లతో అద్భుత ప్రదర్శన చేయగా, ప్రసిద్ధ్ కృష్ణ, అరంగేట్ర బౌలర్ గుర్నూర్ బ్రార్ చెరో 2 వికెట్లు తీశారు. జస్ప్రీత్ బుమ్రా, శివమ్ దూబేలకు తలో వికెట్ దక్కింది. బుమ్రా తన 9 ఓవర్లలో కేవలం 31 పరుగులే ఇచ్చి ఇంగ్లండ్ బ్యాటర్లపై ఒత్తిడి పెంచాడు. కీలకమైన కెప్టెన్ హ్యారీ బ్రూక్ వికెట్ ను తన ఖాతాలో వేసుకున్నాడు.

# ఒకే స్టేడియం.. ఒకే మ్యాచ్.. మాట్లాడుకోని గంభీర్, కోహ్లీ.. భారత జట్టులో మళ్లీ కోల్డ్ వార్?



**హైదరాబాద్ పెన్ పవర్:** జశీశ్రీస ఔఖితీ-ాస్త్రుఖఅఅ ఖశీప్త్రశ్రీఅ జం +ఖఎఎప్త్రఅతీ: ఇంగ్లాండ్‌తో జరుగుతున్న 3 వన్డేల సిరీస్‌కు ముందు భారత జట్టులో కోల్డ్ వార్ కొనసాగుతున్నట్లు తెలుస్తుంది. హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్, స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ మధ్య మళ్లీ విభేదాలు తలెత్తాయా? అనే అనుమానాలు ఇప్పుడు ఫ్యాన్స్ ని తెగ వేధిస్తున్నాయి. బర్మింగ్‌హామ్ వేదికగా ఇంగ్లాండ్‌తో తొలి వన్డేకి ముందు జరిగిన ప్రాక్టీస్ సెషన్స్ లో ఈ ఇద్దరు కనీసం మాట్లాడుకోలేదని వస్తున్న వార్తలు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.

**నెట్స్‌లో కనిపించని కెమిస్ట్రీ:**

ఎడ్జ్‌బాస్టన్ వేదికగా జరిగిన ప్రాక్టీస్ సెషన్‌లో విరాట్ కోహ్లీ బ్యాటింగ్ ప్రాక్టీస్‌ను గంభీర్ చాలా నిశితంగా గమనించారు. కానీ నేరుగా కింగ్ కోహ్లీ దగ్గరికి వెళ్లి సలహాలు ఇవ్వకుండా, బ్యాటింగ్ కోచ్ సితాన్షు కోటక్ ద్వారా సందేశాలు పంపడం గమనార్హం. ఈ సెషన్‌లో అనవసర షాట్లకు ప్రయత్నించి కోహ్లీ కొన్నిసార్లు క్లీన్ బౌల్డ్ కావడంతో, గంభీర్ స్వయంగా వెళ్లిపోకుండా.. బ్యాటింగ్ కోచ్‌కు చెప్పి కోహ్లీతో మాట్లాడించారు. ఈ ఇండైరెక్ట్ కమ్యూనికేషన్ కి సంబంధించిన వీడియో ఒక్కసారిగా నెట్టింట వైరల్ కావడంతో, వీరిద్దరి మధ్య మళ్లీ లొల్లి స్టార్ట్ అయిందనే ప్రచారం జరుగుతుంది.

**గిల్, రోహిత్‌లతో మాటలు.. కోహ్లీతో మాత్రం నో టాక్స్:**

ప్రాక్టీస్ ముగిసిన తర్వాత హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ స్టేడియంలో రోహిత్ శర్మ, కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌లతో పాటు బ్యాటింగ్ కోచ్ సితాన్షు కోటక్‌తో సుదీర్ఘంగా మాట్లాడాడు. కానీ, భారత స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీతో మాత్రం ఒక్కసారిగా మాట్లాడినట్లు ఎక్కడ కూడా కనిపించలేదు. అటు కోహ్లీ కూడా గంభీర్ సైడ్ వెళ్లేందుకు కూడా ప్రయత్నిం చేయలేదు. ఈ నిశ్శబ్ద యుద్ధం టీమిండియా డ్రెస్సింగ్ రూమ్‌లో ఉన్న కోల్డ్ వైబ్స్ కు అద్దం పడుతోందని ఇంటర్నేషనల్ మీడియా కోడైకూస్తుంది.



వెల్వెట్ బ్లాక్ దుస్తుల్లో ‘పవర్ గ్లామర్’ను ప్రదర్శిస్తున్న షామా సికందర్

# ఆన్‌స్క్రీన్ ఫ్లాప్.. ఆఫ్‌స్క్రీన్ సూపర్ హిట్!



సినిమా ఇండస్ట్రీలో హీరో హీరోయిన్ల మధ్య ప్రేమ చిగురించడం, ఆ తర్వాత వారు పెళ్లి బంధంతో ఒక్కటవ్వడం మనం తరచూ చూస్తూనే ఉంటాం. అయితే ఆశ్చర్యకరంగా టాలీవుడ్‌లో కొంతమంది స్టార్స్ నటించిన సినిమాలు బాక్సాఫీస్ వద్ద ఘోరంగా ఫ్లాప్ అయ్యాయి. కానీ, ఆ సినిమాలే వారి జీవిత భాగస్వాములను వారికి పరిచయం చేశాయి. ఆన్‌స్క్రీన్‌పై ఫ్లాప్ అయినప్పటికీ, ఆఫ్‌స్క్రీన్‌లో సూపర్ హిట్ అయిన ఆ క్రేజీ రియల్ లైఫ్ జంటల ముచ్చట్లు మీకోసం..

**జీవిత – రాజశేఖర్:**

టాలీవుడ్ సీనియర్ కపుల్ యాంగ్రీ స్టార్ రాజశేఖర్, జీవితలది ఎవర్ గ్రీన్ లవ్ స్టోరీ. వీరిద్దరూ ‘తలంబ్రాలు’ సినిమాతో తొలిసారి స్క్రీన్ షేర్ చేసుకున్నారు. ఇక ఆ సినిమా టైమ్‌లోనే వీరిద్దరి ఆలోచనలు కలవడంతో ప్రేమలో పడ్డారు. ఆ తర్వాత 1991లో పెళ్లి చేసుకున్న ఈ సీనియర్ జంట ఇప్పటికీ ఇండస్ట్రీలో బెస్ట్ కపుల్‌గా కొనసాగుతున్నారు.

**మహేష్ బాబు – నమ్రత శిరోద్కర్:**

టాలీవుడ్‌లోనే మోస్ట్ బ్యూటిఫుల్ అండ్ క్రేజీ కపుల్ ఎవరంటే మహేష్ బాబు, నమ్రత జంట అని కచ్చితంగా చెప్పొచ్చు. వీరిద్దరూ కలిసి ‘వంశీ’ అనే చిత్రంలో నటించారు. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఎంత పెద్ద ఫ్లాప్ అయిందో అందరికీ తెలిసిందే. కానీ ఈ సినిమా షూటింగ్ సమయంలోనే వీరిద్దరూ ప్రేమలో పడ్డారు. ఆ తర్వాత పెద్దలను ఒప్పించి పెళ్లి చేసుకుని, ఇప్పుడు హ్యాపీగా లైఫ్ లీడ్ చేస్తున్నారు.

**వరుణ్ తేజ్ – లావణ్య త్రిపాఠి:**

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్, లావణ్య త్రిపాఠి లవ్ స్టోరీ కూడా ఇలాంటిదే. వీరిద్దరూ కలిసి నటించిన మొదటి సినిమా ‘మిస్టర్’ అట్టర్ ఫ్లాప్‌గా నిలిచింది. కానీ ఈ సినిమా సెట్స్‌లోనే వీరి మధ్య స్నేహం కాస్తా ప్రేమగా మారింది. ఇక దాదాపు నాలుగేళ్ల పాటు తమ ప్రేమను సీక్రెట్‌గా ఉంచిన ఈ జంట, ఆ తర్వాత ఘనంగా వివాహం చేసుకున్నారు. ప్రస్తుతం ఈ అన్యోన్య దంపతులకు ఒక కొడుకు కూడా ఉన్నాడు.

**నారా రోహిత్ – సిరి లెల్లా:**

నటుడు నారా రోహిత్ కూడా తన సినిమా హీరోయిన్నే లవ్ మ్యారేజ్ చేసుకున్నారు. రోహిత్, సిరి లెల్లా జంటగా ‘ప్రతినిధి 2’ అనే చిత్రంలో నటించారు. ఈ సినిమా ఆడియన్స్‌ను పెద్దగా ఆకట్టుకోలేక ఫ్లాప్ లిస్ట్‌లో చేరింది. అయితే ఈ సినిమా పరిచయంతోనే ఒకటైన ఈ ఇద్దరూ, గతేడాది వివాహ బంధంతో అధికారికంగా తమ రియల్ లైఫ్ జర్నీని స్టార్ట్ చేశారు.

**వరుణ్ సందేశ్ – వితికా షేరు:**

ఇక వరుణ్ సందేశ్ ‘కొత్త బంగారు లోకం’ సినిమాతో ఒకప్పుడు యూత్‌లో ఓ రేంజ్ క్రేజ్ తెచ్చుకున్నాడు. ఆ తర్వాత వరుస ఫ్లాపులు పడుతున్న సమయంలో వితికాతో కలిసి ‘పడ్డానండీ ప్రేమలో మరి’ అనే సినిమాలో నటించాడు. ఇక ఈ సినిమా ఫ్లాప్ అయినా, వీరిద్దరూ మాత్రం నిజంగానే ఒకరి ప్రేమలో ఒకరు పడిపోయి పెళ్లి పీటలెక్కారు.

**రితేష్ దేశ్ ముఖ్ – జెనీలియా:**

తెలుగులో మంచి గుర్తింపు తెచ్చుకున్న జెనీలియా, బాలీవుడ్ నటుడు రితేష్ దేశ్ ముఖ్‌ను ప్రేమించి పెళ్లాడింది. వీరిద్దరూ కలిసి నటించిన ‘తుజే మేరీ సనమ్’ అనే హిందీ చిత్రం యావరేజ్‌గా ఆడింది. ఆ సినిమాతో మొదలైన వీరి బంధం పెళ్లి వరకు తీసుకెళ్లింది. ఇక ప్రస్తుతం ఈ జంట బాలీవుడ్‌లోనే మోస్ట్ హ్యాపియెస్ట్ కపుల్‌గా పేరు తెచ్చుకుంది. సినిమా రిజల్ట్‌తో సంబంధం లేకుండా, మనసు కలిస్తే జీవితం ఎంత అందంగా ఉంటుందో ఈ సెలబ్రిటీ జంటలను చూస్తే అర్థమవుతుంది. వెండితెరపై ఫ్లాప్ టాక్ తెచ్చుకున్నప్పటి కీ, నిజ జీవితంలో మాత్రం ఒకరికొకరు తోడుగా ఉంటూ వందకు వంద మార్కులతో సూపర్ హిట్ జంటలుగా దూసుకుపోతున్నారు.



అద్భుతమైన సంప్రదాయ రూపంతో అభిమానుల మనసు గెలుచుకున్న నాభా నటేష్

Printed By Published By Gantyada Apparao On Behalf Of Gantyada Apparao, Printed At Sri Sai Ganga Printers And Publishers, Flat No : 504, Bharat Towers, 5th Lane Dwarakanagar, Visakhapatnam, Andhra Pradesh - 530016, And Published At 1-17-1, Badeti Ramana Street, Near Mla House, 30th Word, Thadepalligudem , Editor Gantyada Apparao. PRGI Registration No. "APTEL/25/A2834, E-Mail : Editorpenpower@Gmail.Com, Mobile: 9059465965